# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 226 | మంగళవారం 07-01-2025 | పేజీలు : 12 | వెల-6







# ఓఎన్‌జీసీకి టోకరా

కడప వ్యాపారుల సిండికేట్ నయా దందా

బెరైటీస్ సరఫరాలో గోల్‌మాల్

సీ గ్రేడ్ కొని బీ గ్రేడ్‌గా అమ్మకం

ఎండీసీ నుంచి టన్ను రూ.2 వేల చొప్పున కొనుగోలు

ప్రాసెస్ చేసి 12 వేలకు అమ్మకం

టన్నుపై రూ.5,426 మేర దోపిడీ

జగన్ పాలనలో దర్జాగా దగా

కార్పొరేషన్ అధికారులూ కుమ్మక్కు

తెర వెనుక కడప వైసీపీ నేత పాత్ర

## ఐదేళ్లలో రూ.370 కోట్లకు కుచ్చుటోపీ!

కడప జిల్లాకు చెందిన కొందరు వైసీపీ నేతలు ఏపీఎండీసీకి కోట్లాది రూపాయలు ఎగవేసిన సంగతి తెలిసిందే. అలాగే అదే జిల్లాకు చెందిన కొందరు వ్యాపారులు కేంద్ర సంస్థ ఓఎన్‌జీసీని రూ.370 కోట్ల మేర మోసం చేశారు. ఏపీఎండీసీ నుంచి తక్కువ నాణ్యత గల బెరైటీస్ ను కొనుగోలు చేసి ఎక్కువ గ్రేడ్ పేరిట అత్యధిక ధరకు ఓఎన్‌జీసీకి అంటగడుతున్న వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది.

-మిగతా2లో



# 2026 మార్చి నాటికి దేశంలో నక్సల్స్ కథ ముగిస్తాం

ఛత్తీస్ గఢ్ లో పంజా విసిరిన మావోలు

9 మంది జవాన్ల మృతి

వచ్చ ఏడాది కల్లా దేశంలో నక్సలిజాన్ని నిర్మూలిస్తామన్న అమిత్ షా

ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టులు పంజా విసిరిన ఘటనలో 9 మంది జవాన్లు మ ృతి చెందిన విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో స్పందించారు. వచ్చే ఏడాది కల్లా దేశంలో మావోయిస్టులు ఎవరూ ఉండరని స్పష్టం చేశారు. దేశంలో 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పారు.

నక్సల్స్ దాడిలో జవాన్ల మ ృతి పట్ల అమిత్ షా సంతాపం తెలియజేశారు. బీజాపూర్ జిల్లాలో నక్సల్స్ ఐఈడీ పేలుడుకు పాల్పడిన నేపథ్యంలో డీఆర్ జీ జవాన్లు మ ృతి చెందడం తనను తీవ్ర విచారానికి గురిచేసిందని పేర్కొన్నారు. ఆ వీర జవాన్ల కుటుంబాల్లో నెలకొన్న వేదనను మాటల్లో చెప్పలేమని పేర్కొన్నారు. వీర జవాన్ల ప్రాణత్యాగాలు వ ృథా కానివ్వబోమని ప్రతిజ్ఞ చేశారు. భారతదేశ గడ్డపై నక్సల్స్ ను పూర్తిగా తుడిచిపెట్టేస్తామని స్పష్టం చేశారు.



# కరెంట్ బిల్లుల భారం ఇక ఉండదు!

మీ కరెంటుతో మీకే ఆదాయం: సీఎం..

'కుప్పం'లో పీఎం సూర్యఘర్‌కు శ్రీకారం

3 రోజుల పర్యటన కోసం కుప్పం రాక

ద్రవిడ వర్సిటీలో 'స్వర? కుప్పం విజన్-2029' ఆవిష్కరణ

వచ్చే ఐదేళ్లలో నియోజకవర్గ అభివృద్ధిపై ప్రజెంటేషన్

'నెట్ జీరో'పై కాన్పూర్ ఐఐటీతో ఎంవోయూ

చీగలపల్లెలో ప్రకృతి సాగు రైతులతో ముఖాముఖి

2లో

కుప్పం,ప్రతి నిధి నంది పత్రిక

'నా చిన్నప్పుడు ఇంట్లో కరెంటు ఉంటే గొప్పగా చెప్పుకొనేవాళ్లం. ఇప్పుడు మన ఇళ్లపై మనమే కరెంటు ఉత్పత్తి చేసుకునే స్థాయికి ఎదిగాం. కుప్పంలోని నడిమూరు.. రాష్ట్రంలోనే తొలి సోలరైజేషన్ గ్రామంగా చరిత్రలో నిలువనుంది. దీనివల్ల ఇక కరెంటు బిల్లుల భారం ఉండదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. భవిష్యత్‌లో ప్రతి కుటుంబమూ మిగులు కరెంటును అమ్ముకునే స్థాయికి ఎదిగేలా క ృషి చేస్తున్నట్లు తెలిపారు.



మూడు జలాశయాలు

జలజీవన్ మిషన్ పనులపై సిద్ధమవుతున్న ప్రతిపాదనలు

లైన్ ఎస్టిమేషన్లపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల కసరత్తు

వనరుల సద్వినియోగంతోపాటు అదనంగా పనులు

ప్రతి ఇంటికీ కొళాయి.. భూగర్భజలం వాడకుండా నీరు

రోజుకు ఒక్కొక్కరికి 55 లీటర్ల సరఫరా

ఏడాదికి 3.2 టీఎంసీలు అవసరం

కందుకూరు నియోజకవర్గానికీ వెలిగొండ నుంచే నీరు

2లో

## మూడు జలాశయాలు...
# రూ.4,400 కోట్లు!

కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్‌పై ద ృష్టి సారించింది. పథకాన్ని పునర్ వ్యవస్థీకరిస్తోంది. సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి కేంద్రం నుంచి మరో మూడేళ్లు అనుమతి పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటోంది. భూగర్భజలాలను వినియోగించకుండా ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా నీటిని సరఫరా చేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని అధికారులను ఆదేశించింది. ఉన్న జలాశయాల్లో ఏ ప్రాంతానికి ఎక్కడి నుంచి సరఫరా చేసే అవకాశం ఉందన్న విషయాన్ని గుర్తించి తదనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించాలని సూచించింది. దీంతో వారం రోజులుగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలోని మూడు ప్రధాన జలాశయాల నుంచి 1,629 ఆవాసాలతోపాటు ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ఉన్న కందుకూరు నియోజకవర్గంలోని 202, బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని 59 హ్యాబిటేషన్లకు నీటి సరఫరాకు రూ.3,750 కోట్లు అవసరం ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశారు.

ఒంగోలు,చీఫ్ బ్యూరో నంది పత్రిక

## రాజకీయాలకు అతీతంగా
# విద్యాభివృద్ధే మా లక్ష్యం

అందుకే స్ఫూర్తి ప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాలు!

చాగంటి సలహాలతో నైతిక విలువలపై పాఠ్యాంశాలు

ఉండి అభివృద్ధికి రఘురామ చేస్తున్న కృషి భేష్

టాటా సేవలకు గుర్తుగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

ఉండి నియోజకవర్గంలో మంత్రి లోకేష్ సుడిగాలి పర్యటన..




భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 6, నంది పత్రిక

విద్యార్థులు భవిష్యత్ మార్గ నిర్దేశకులు అని, పాఠశాల విద్య నుండే ఉన్నతంగా చదివి మంచి భవిష్యత్తుకు ఏర్పరచుకోవాలని రాష్ట్ర ఇనార్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, మానవ వనరుల అభివ ృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

-మిగతా2లో

# ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

ఈ నెల 8న విశాఖ వస్తున్న ప్రధాని మోదీ

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని

ప్రధాని పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన నాదెండ్ల, అనిత

2లో



ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న విశాఖ పర్యటనకు వస్తుండడం తెలిసిందే. పలు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

# బెంగళూరులో హెచ్‌ఎంపీవీ కేసులు..

ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోన్న మరో వైరస్

బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు హెచ్ఎంపీవీ వైరస్ పాజిటివ్

హెచ్ఎంపీవీని ఎదుర్కొనేందుకు భారత్ సంసిద్ధంగా ఉందన్న ఐసీఎంఆర్



పల్లె వెలుగు
మంగళవారం 07-01-2025

# ఓఎన్‌జీసీకి టోకరా

జగన్ ప్రభుత్వంలో బెరైటీస్ సిండికేట్ వ్యాపారులు అడ్డగోలుగా దోచుకున్నారు. కొందరు ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివ ృద్ధి సంస్థ(ఏపీఎండీసీ)ను మోసం చేసి బెరైటీస్ తీసుకెళ్తే.. మరి కొందరు ఏకంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ)కే కుచ్చుటోపీ పెట్టారు. గత ఐదేళ్ల వ్యవధిలో రూ.370 కోట్ల మేర ఓఎన్‌జీసీని మోసం చేశారు. ఇది ప్రాథమిక అంచనానే. ఈ ఉదంతంపై సమగ్ర విచారణ చేస్తే ఆ విలువ రెట్టింపయ్యే అవకాశముందని సీనియర్ అధికారులు చెబుతున్నారు. తక్కువ నాణ్యత ఉన్న సీడీడబ్ల్యూ గ్రేడ్‌ను ఏపీఎండీసీ దగ్గర కొని, బీ గ్రేడ్ పౌడర్ పేరిట ఓఎన్‌జీసీకి సరఫరా చేశారు. కడప జిల్లాకు చెందిన ఓ సిండికేట్ మోసానికి ఓఎన్‌జీసీలోని కొందరు పెద్ద అధికారులు కూడా సహకరించారు. ఇంటిదొంగల అండతో కేంద్ర సంస్థకు తీవ్ర నష్టం చేకూర్చారు. కార్పొరేషన్ భద్రతా ప్రమాణాలను ప్రమాదంలో పడేశారు. ఏపీఎండీసీకి కూడా ఆర్థికంగా నష్టం చేకూర్చారు. ఏపీఎండీసీలోని కొన్ని కీలక ఫైళ్లను పరిశీలించినప్పుడు కేంద్ర సంస్థకు సరఫరా చేసిన బెరైటీస్ వివరాలేవీ కనిపించకపోవడంతో ఈ దోపిడీ గుట్టు రట్టయింది.

**నయా దోపిడీ**

సాధారణంగా బీ గ్రేడ్ ముగ్గురాయి టన్ను రూ.13,067 రూపాయలు ఉంటుంది. అయితే కొందరు కడప వ్యాపారులు తాము రూ.11,926కే సరఫరా చేస్తామని ఓఎన్‌జీసీకి చెప్పారు. అంటే... మార్కెట్ రేటుతో పోలిస్తే తాము రూ.1,141 నష్టాన్ని భరించి సరఫరా చేస్తామని నివేదించారు. వాస్తవానికి బీ గ్రేడ్ బైరటీస్ టన్ను ధర రూ.7,800 ఉంటుంది. రవాణా, ప్రాసెసింగ్, ప్యాకింగ్, ఇత ర బెనిఫిసియేషన్ చార్జీలతో కలిపి రూ.13,067 అవుతుందని ఎండీసీ లెక్కలు చెబుతున్నాయి. కానీ వ్యాపారులు మార్కెట్ రేటు కంటే తక్కువకే సరఫరా చేస్తామని ఓఎన్‌జీసీకి ఆఫర్ ఇచ్చాయి. ఇలా గత ఐదేళ్లుగా ముగ్గురాయి పౌడర్‌ను సరఫరా చేస్తున్నాయి. ఏ వ్యాపారి అయినా తన కు పది రూపాయలు లాభం వచ్చేలా వ్యాపారం చేస్తాడు. మార్కెట్ రేటు కంటే కాస్త ఎక్కువ లేదా దానికి సమానమైన ధరకు సరుకును అమ్మాలని కోరుకుంటారు. అంతేకానీ నష్టం వచ్చేలా ఎవరూ వ్యాపారం చేయరు. ఎండీఎల్ లైసెన్స్ కలిగి వ్యాపారుల అవతారం ఎత్తిన వైసీపీ నేతలు కొందరు మోసం, నయవంచన, దగాతో వ్యాపారాన్ని చేస్తున్నారు. వాస్తవానికి ఓ వైసీపీ నేత కనుసన్నల్లోని ఈ సిండికేట్ ఓఎన్‌జీసీకి సరఫరా చేసేది బీ గ్రేడ్ 4.10 కాదు. సీడీడబ్ల్యూ గ్రేడ్ (3.7 –3.6 )పౌడర్‌నే సరఫరా చేస్తున్నారు. ఇది ముగ్గురాయిలో అతి తక్కువ నాణ్యత కలిగినది. బ్లోఅవుట్ ఆపరేషన్స్‌కు పెద్దగా వినియోగించరు. బెరైటీస్ ను ప్రాసెస్ చేసే క్రమంలో వచ్చే వేస్టేజీని కూడా ఇందులోనే కలిపేస్తారు. దీని విలువ టన్నుకు 2 వేల రూపాయల లోపే ఉంటుంది.

వ్యాపారులు ఎండీసీతో పాటు మిల్లుల నుంచి నాసిరకం ముగ్గురాయిని కొనుగోలు చేసి ప్రాసెస్ చేసి ఓఎన్‌జీసీకి సరఫరా చేస్తున్నారు. ఇందుకు వీరికి అవుతున్న మొత్తం ఖర్చు 5,500 రూపాయలు. ఇందులోనే రవాణా, లోడింగ్, ప్యాకింగ్, ప్రాసెసింగ్ వంటి ఖర్చులు ఉన్నాయి. అంటే.. బీ గ్రేడ్ పేరిట ఓఎన్‌జీసీకి సీడీడబ్ల్యూ గ్రేడ్ ముగ్గురాయిని సరఫరా చేయడం వల్ల వ్యాపారులకు టన్నుకు రూ.5,426 మిగులుతోంది. ఏటా 1.20 లక్షల టన్నుల మేర ఓఎన్‌జీసీకి ముగ్గురాయిని సరఫరా చేస్తున్నారు. ఈ మేరకు ఏటా 69.55 కోట్ల రూపాయలు ఓఎన్‌జీసీ నుంచి అదనంగా బిల్లులు పొందుతున్నారు. ఇలా గత ఐదేళ్ల కాలంలో రూ.347.76 కోట్ల మేర ఓఎన్‌జీసీ నుంచి అప్పనంగా దోచుకున్నారు. ఓఎన్‌జీసీలోని కొందరు పెద్దలు ఇక్కడి వ్యాపారులతో కుమ్మ క్కై సీడీడబ్ల్యూ గ్రేడ్‌ను బీ గ్రేడ్‌గా నమోదు చేయించి పౌడర్‌ను తీసుకుంటున్నట్లుగా వెలుగుచూసింది. వ్యాపారులు ఏ కంపెనీకైనా బీ గ్రేడ్ బెరైటీసను పౌడర్ రూపంలో సరఫరా చేసి ఉంటే అది ఏపీఎండీసీలో రికార్డు అవుతుంది. కానీ గత ఐదేళ్ల కాలంలో ఓఎన్‌జీసీకి బీ గ్రేడ్ ముగ్గురాయిని సరఫరా చేసినట్లుగా ఒక్క రికార్డు కూడా అందుబాటులో లేదు.

**తెరవెనుక కడప నేత**

ఈ సిండికేట్‌లో కడప జిల్లాకు చెందిన ఓ వైసీపీ నేత కంపెనీ ఉంది. గతంలో మంగంపేటలోని ఎండీ సీ స్టాక్‌పాయింట్ల నుంచి సీడీడబ్ల్యూ ముగ్గురాయి పేరిట 2 లక్షల టన్నుల ఏ గ్రేడ్ సరుకును ఎత్తుకెళ్లిపోయారు. ఇది విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయినా నా టి సీఎం జగన్ అస్మదీయుడు అనే కారణంతో ఏ చర్యలు తీసుకోకుండా వదిలేసింది. ఆయన నేత ృత్వంలోని కంపెనీ కొందరు వ్యాపారులతో సిండికేట్ చేయించి కేంద్ర సంస్థనే బురిడీ కొట్టిస్తోంది. కేంద్ర సంస్థ ఈ మోసాన్ని ఇప్పటికైనా కనిపెట్టాల్సి ఉంది.

**బెరైటీస్‌ను ఎందుకు వాడుతారంటే..**

దేశంలో ఆయిల్ ఇండియా కార్పొరేషన్(ఓఐఎల్), ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ)లు భారీగా బెరైటీసను వాడుతున్నా యి. ఆయిల్ బావుల నుంచి ఇంధనం తవ్వి తీసే క్రమంలో భూ ఉత్పాతాన్ని తగ్గించడానికి, భారీ విస్ఫోటనాలు నిరోధించేందుకు బి గ్రేడ్ ముగ్గురాయి(బెరైటీస్ 4.10 ఎస్‌జీ)ని వాడుతారు. చక్కటి కూలంట్‌గా ఈ పౌడర్ పనిచేస్తుంది. అందుకే 4.10 బెరైటీస్ పౌడర్‌కు విలువ ఎక్కువ. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి డిమాండ్ ఉంది. అంతర్జాతీయ కంపెనీలు ఏ గ్రేడ్ 4.2, బీ గ్రేడ్ 4.10ను కొనుగోలు చేస్తాయి. దేశీయంగా ఓఐఎల్, ఓఎన్‌జీసీలకు కడప జిల్లా నుంచి కొందరు వ్యాపారులు బీ గ్రేడ్ ముగ్గురాయిని సరఫరా చేస్తున్నారు.

మార్కెట్లో బీ గ్రేడ్ బెరైటీస్ టన్ను ధర రూ.13,067. కానీ వ్యాపారులు రూ.11,926కే సరఫరా చేస్తామని ఓఎన్‌జీసీకి ఆఫర్ చేశారు. అంటే.. మార్కెట్ రేటు కంటే రూ.1,141 నష్టానికి..! ఇక్కడే అసలు కిటుకు ఉంది. ఏపీఎండీసీ నుంచి వ్యాపారులు తక్కువ నాణ్యత గల బెరైటీస్‌ను టన్ను రూ.2 వేలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు. దీన్ని ప్రాసెస్ చేసి పౌడర్‌గా మార్చి ఓఎన్‌జీసీకి సరఫరా చేస్తున్నారు. ప్రాసెసతో పాటు రవాణా, లోడింగ్, ప్యాకింగ్ వంటి ఖర్చులన్నీ కలిపి టన్నుకు రూ.5,500 ఖర్చు అవుతుంది. బీ గ్రేడ్ పేరిట సీడీడబ్ల్యూ గ్రేడ్ బెరైటీస్‌ను సరఫరా చేయడం వల్ల టన్నుకు రూ.5,426 మిగులుతోంది. జగన్ హయాం నుంచి గత ఐదేళ్లుగా ఈ దందా సాగుతోంది. ఏటా 1.20 లక్షల టన్నుల మేర ఓఎన్‌జీసీకి బెరైటీస్ ను సరఫరా చేస్తున్నారు. ఓఎన్‌జీసీ నుంచి అదనంగా బిల్లులు పొందుతున్నారు. కార్పొరేషన్‌లోని కొందరు పెద్దలు వ్యాపారులతో కుమ్మక్కయ్యారు. ఈ వ్యవహారంలో కడప జిల్లాకు చెందిన ఓ వైసీపీ నేత పాత్ర ఉన్నట్టు తెలుస్తోంది.

రాజకీయాలకు అతీతంగా

# విద్యాభివృద్ధే మా లక్ష్యం

సోమవారం ఉండి నియోజకవర్గంలో పలు అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తుచేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి, వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ అభిమని అన్నారు. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నేను మొదటి నిర?యం తీసుకున్నాను అన్నారు. నేను మంత్రి అయిన వెంటనే రాజకీయ నాయకుల ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేసానన్నారు. స్కూల్స్ లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదు అని నిర?యం తీసుకున్నానని తెలిపారు. రాజకీయ కార్యక్రమాలకు పిల్లల్ని తీసుకోని వెళ్ళకూడదు అని స్ట్రిక్ట్ గా చెప్పానని లోకేష్ తెలిపారు.

108 ఏళ్ల చరిత్ర కలిగి ఇటీవల ఆధునీకరించిన ఉండి జెడ్పి హై స్కూల్ భవనంతోపాటు బ్యాడ్మింటన్, టెన్నిస్ కోర్టులను మంత్రి లోకేష్ ప్రారంభించారు. హైస్కూలునుంచి గ్రామంలోకి రూ.18లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు.

మనసున్న మహారాజు పీవీజీ రాజు విద్యాభివ ృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారన్నారు. ఆయన ఆస్తులు దానం చేసి ఎన్నో స్కూల్స్ ఏర్పాటు చేసారన్నారు. విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చారని, ఎయిడెడ్ స్కూల్స్ వ్యవస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. సిరీస్ రాజు గారి లాంటి ఎంతో మంది గొప్ప వాళ్ళు ఈ స్కూల్ లో చదువుకున్నారనీ తెలిసిందన్నారు.

దేశాభివ ృద్ధిలో రతన్ టాటా కీలకపాత్ర

ఒక వ్యాపార వేత్తగా ఉండి కంట్రీ ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి చివరి వరకు పనిచేసిన వారు రతన్ టాటా. భారతీయ కంపెనీల సమర్థను ప్రపంచానికి చాటిన గొప్ప పారిశ్రామిక వేత్త, విజనరీ రతన్ టాటా. ఇతర దేశాల కంపెనీలను కొనుగోలు చేసి విజయవంతంగా నడిపిన గొప్ప వ్యక్తి ఆయన. టాటా కంపెనీ పేరు వినగానే ఒక గౌరవం, ఒక ఆదరణ, ఒక నమ్మకం కలుగుతుంది. కోట్ల మంది విశ్వాసాన్ని పొందడం, దాన్ని దశాబ్దాలుగా కొనసాగించడం చిన్న విషయం కాదు. టాటా గ్రూపును అగ్రగామిగా తీర్చిదిద్దిన రతన్

టాటా గ్రూప్ రతన్ టాటా హయాంలోనే 10 వేల కోట్ల డాలర్ల వ్యాపార సామ్రాజ్యంగా అవతరించింది. టాటా గ్రూపును సాల్ట్ నుంచి సాఫ్ట్ వేర్ వరకు తీసుకెళ్లారు. లక్షలాదిమందికి ఉద్యోగాలు కల్పించారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు 50 స్టార్టప్ లలో పెట్టుబడి పెట్టారు. తన సమర్థ నాయకత్వంలో ఆయన టాటా మోటార్స్, టాటా స్టీల్, టీసీఎస్, టాటా పవర్, టాటా కెమికల్స్, ఇండియన్ హోటల్స్, టాటా టెలీ సర్వీసెస్ సంస్థలను అగ్రశ్రేణి సంస్థలుగా తీర్చిదిద్దారు. టీసీఎస్ ను.. దేశంలో




వెయ్యికోట్ల డాలర్ల వార్షిక ఆదాయం మైలురాయి దాటిన తొలి భారత ఐటీ కంపెనీగా నిలిపారు. 'ఇండికా' కారును దేశీయంగా అభివ ృద్ధి చేయడం ద్వారా, భారత ఆటోమొబైల్ కంపెనీలకు సొంతంగా కార్లను అభివ ృద్ధి చేసే సత్తా లేదన్న వాదానికి ఆయన తెరదించారు. టాటా గ్రూప్ నుంచి గతంలో ప్రభుత్వ పరమైన ఎయిరిండియాను మళ్లీ టాటాల పరిధిలోకి తేవాలన్నది రతన్ టాటా చిరకాల వాంఛ. అందులో భాగంగానే తమ గ్రూప్ వ్యవస్థాపకుడు జేఆర్‌డీ టాటా ప్రారంభించిన ఎయిర్ ఇండియాను మళ్లీ తమ పరిధిలోకి తేవాలనే ఏకైక లక్ష్యంతోనే ఎయిర్ ఇండియాను టాటా కొనుగోలు చేశారు. టాటా ను ఇండియాలోనే కాకుండా ప్రపంచ పటం పై పెట్టిన గొప్ప వ్యక్తి పద్మవిభూషణ్ రతన్ టాటా. 1961లో టాటా గ్రూప్?లో చేరిన రతన్ టాటా దేశ పారిశ్రామిక, వాణిజ్య రంగ పురోగతిలో కీలకపాత్ర పోషించించారు. వ్యాపారాలు చేయడం వేరు...విలువలతో కూడిన వ్యాపారాలు చేయడం వేరు. అలాంటి వారు అరుదుగా ఉంటారు. ఆ కోవలోకి వచ్చే మహనీయుడు రతన్ టాటా. అహర్నిశలు దేశం గురించి ఆలోచించిన రతన్ టాటా విగ్రహం పెట్టిన రఘురామ క ృష?ంరాజుకు అభినందనలు.

**చదువుతోపాటు నైతిక విలువలూ ముఖ్యమే**

ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లినా మీరు చదువుకున్న స్కూల్స్ ను మర్చిపోకండి. మీరు చదువుకున్న గ్రామాల్లో కంపెనీల శాఖలు ఏర్పాటుచేయండి. ఆంధ్రా మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందిస్తున్నాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం"క్రింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాల ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నాం. టీచర్లు చదువు మాత్రమే చెప్పాలి ఇతర పనులు, పనికిమాలిన యాప్స్ తొలగించాలని నిర?యం తీసుకున్నాం. మహిళలను చులకనగా చేసే పదాలు వాడకూడదు. ఆడ, మగ సమానం అనే భావన కలిగేలా ప్రత్యేక లెస్సన్స్ తీసుకొస్తాం. పిల్లల్లో నైతిక విలువలు పెంచడం కోసం నైతిక విలువల సలహాదారునిగా చాగంటి కోటేశ్వర రావు గారిని నియమించాం. వారి డైరెక్షన్ లో ప్రత్యేక పాఠాలు రూపొందిస్తాం.

అవిశ్రాంత పోరాట యోధుడు ట్రిపుల్ ఆర్

ఉండి నియోజకవర్గం నా గుండెల్లో ఉంటుంది. ఇక్కడి ప్రజలు చూపించే ప్రేమ నేను అప్పటికీ మర్చిపోలేను. మన ఫైర్ బ్రాండ్ ట్రిపుల్. ఆర్ అంటే రియల్ , రెస్పాన్సిబుల్, రెబల్. ఐదేళ్లు ఎలా పోరాడారో చూసారు కదా. రఘురామరాజుగారు చేసిన అభివ ృద్ధి చూశాక మంగళగిరి ఉండితో పోటీపడాలని భావిస్తున్నా. ఉండి అభివ ృద్ధికి రాష్ట్రప్రభుత్వం నుంచి సహకారం అందించే బాధ్యత తీసుకుంటా. డ్రగ్స్, గంజాయి వల్ల భవిష్యత్ తరాలు నాశనమయ్యే పరిస్థితి నెలకొంది. చంద్రగిరిలో గంజాయి కారణంగా తన బిడ్డ నాశనమైందని ఒక తల్లి చెప్పింది. మత్తు పదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దుబ్రో పేరుతో క్యాంపెయిన్ రూపొందించాం. ఈగల్ టీమ్ లు ఏర్పాటుచేస్తున్నాం. ఇది ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటుంది. సినిమా ట్రయిలర్ లో వచ్చే ముఖేష్ మాదిరిగా డ్రగ్స్ వల్ల యువత బతుకు దుర్భరంగా మారుతుంది. డ్రగ్స్ వద్దు బ్రో, డోన్ట్ బి ముఖేష్ అని ప్రచారం చేపడుతున్నాం.

ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస శర్మ, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ క ృష?ంరాజు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంట పద్మశ్రీ, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ ఎస్ సిపిసి చైర్ పర్సన్ పీతల సుజాత, శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకట్రాజు, సొంగ రోషన్ కుమార్, బడేటి రాధాక ృష? (చంటి), ఎం.ధర్మరాజు, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు అంగర రామ్మోహన్, మాజీ శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు, సర్పంచ్ కె.సౌజన్య, స్కూల్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయిన్ డైరెక్టర్ నాగమణి, డీఈవో ఇ.నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.రామలక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మూడు జలాశయాలు...

# రూ.4,400 కోట్లు!

ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు రక్షిత తాగునీటి సరఫరాపై కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలజీవన్ మిషన్‌లో ఈ అంశం ప్రధానంగా 2022 నుంచి అమలు చేస్తుండగా గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగలేదు. కేంద్రం ఇచ్చిన గడువు 2025 మార్చితో ముగియనుంది. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్‌పై ప్రత్యేక ద ృష్టి సారించింది. సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి కేంద్రం నుంచి మరో మూడేళ్ల అనుమతి పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటోంది. ఈ పథకంలో ప్రధాన లక్ష్యాలను పరిశీలిస్తే ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా ఏడాది పొడవునా నీటి సరఫరా, భూగర్భ జలంతో అవసరం లేకుండా జలాశయాల నుంచి ప్రతి మనిషికి రోజుకు 55 లీటర్లు అందిస్తారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతా ల్లో 4,58,026 కుటుంబాలు ఉండగా 60శాతం ఇళ్లకు మాత్రమే కొళాయిలు ఉన్నాయి. ఈ పథ కంలో కొళాయి లేని ఇల్లు లేకుండా చూడాలని ప్రభుత్వం నిర?యించింది. జలజీవన్ పునర్వ్యవస్థీకరణలో వెలిగొండ అత్యంత కీలకం కానుంది. ఈ ప్రాజెక్టు ఆధారంగానే జిల్లాలోని కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, వైపాలెం నియోజకవర్గాలతోపాటు దర్శి నియోజకవర్గంలోని దొనకొండ, కురిచేడు మండలాల్లోని 1,179, ప్రస్తుతం నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గంలోని 202 ఆవాసాలకు నీటిని సరఫరా చేస్తారు. ఇందుకోసం రూ.2,500 కోట్లు అవసరమని అంచనా. ఇందులో గత వైసీపీ ప్రభుత్వం నాలుగు నియోజకవర్గాలకు రూ.1,290 కోట్లతో టెండర్లు పిలిచి పనులు చేయక రద్దయిన వాటిని కూడా కలిపి చేస్తారు. వెలిగొండ రిజర్వాయర్‌లో గతంలో రూ.73కోట్లతో తాగునీటి కోసం చేపట్టిన ఇన్‌టెక్ వెల్ నిర్మాణం, ఫిల్టర్‌బెడ్‌లు దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఆ ఇన్‌టెక్ వెల్ నుంచి రిజర్వాయర్‌లో నీటిని ఫిల్టర్ బెడ్‌లోకి తీసుకొని అక్కడి నుంచి మూడు విడివిడి పైపులైన్ల ద్వారా ఆయా ప్రాంతాలకు నీటిని తరలిస్తారు.

**రామతీర్థం, గుండ్లకమ్మల నుంచి** రామతీర్థం రిజర్వాయర్ నుంచి కొండపి నియోజకవర్గంలోని మండలాలతోపాటు ఎస్‌ఎన్‌పాడు నియోజకవర్గంలోని చీమకుర్తి, ఎస్‌ఎన్‌పాడు మండలాల్లో ఉన్న 315 హ్యాబిటేషన్లకు రూ.800 కోట్లతో, గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి ఎస్‌ఎన్‌పాడు నియోజకవర్గంలోని మద్దిపాడు, ఎన్‌జీపాడు, ఒంగోలు నియోజకవర్గంలోని ఒంగోలు రూరల్, కొత్తపట్నం మండలంలోని 135 హ్యాబిటేషన్లకు బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గంలోని కొరిశపాడు, అద్దంకి మండలాల్లోని మరో 50 కలిపి 194 హ్యాబిటేషన్లకు రూ.405 కోట్లతో పథకాన్ని ప్రతిపాదిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మంజూరై పనులు చేపట్టని, అలాగే కొద్దిపాటి పనులు మాత్రమే జరిగిన రూ.412 కోట్ల విలువైన 1,102 పనులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దుచేసింది. ఆ గ్రామాలలో తిరిగి ఆ పనులను తాజా లెక్కల ప్రకారం చేపట్టనుంది. అందుకుగాను రూ.650 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. అలా మొత్తంగా రూ.4,400కోట్ల వ్యయం అవుతుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఆ మేరకు గుర్తించిన పనులు ఎలా చేయాలి? ఏ గ్రామానికి ఎక్కడి నుంచి ఏమార్గంలో పైపులైన్లు వేయాలి? అన్న దానిపై ప్రస్తుతం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు లైన్ ఎస్టిమేషన్లు తయారు చేస్తున్నారు. అందులో ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో ఉన్న వాటర్ ట్యాంకులు, ఫిల్టర్ బెడ్లు, పైపులైన్లు ఇతరత్రా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ అదనంగా చేయాల్సిన పనులను ప్రతిపాదిస్తున్నారు

# కరెంటు బిల్లుల భారం ఇక ఉండదు!

ఈ దిశగానే కుప్పం నియోజకవర్గాన్ని సోలార్ పైలట్ ప్రాజెక్టుకు ఎంపిక చేసి నడిమూరు నుంచి సోలరైజేషన్‌కు శ్రీకారం చుట్టానని చెప్పారు. తాను దశాబ్దాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో మూడ్రోజుల పర్యటన కోసం సోమవారం ఆయన బెంగళూరు మీదుగా వచ్చారు. తొలిరోజు పలు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

మొదట ద్రవిడ విశ్వవిద్యాలయంలో 'స్వర? కుప్పం విజన్–20 29' డాక్యుమెంట్‌ను ఆవిష్కరించా రు. వచ్చే ఐదేళ్లలో నియోజకవర్గ అభివ ృద్ధిపై పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజలను పేదరికం నుం చి బయటపడేసే పీ–4(పబ్లిక్, ప్రైవేటు, పీపుల్, పార్ట్‌నర్‌షిప్) విధానంతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతానన్నారు.

**లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో..**

అనంతరం కుప్పం మండలంలోని నడిమూరులో 'పీఎం సూర్యఘర్' పైలట్ ప్రాజెక్టును చంద్రబాబు ప్రారంభించారు. గ్రామంలో 132 ఇళ్లు ఉండగా.. 96 ఇళ్లను ఈ పథకానికి ఎంపిక చేశారు. 15 ఇళ్లకు సౌర ఫలకాలను అమర్చి సోలరైజేషన్ ప్రారంభించారు. లబ్ధిదారులు సుబ్రమణ్యం, నాగరాజు, పద్మావతి, చిన్నస్వామి ఇళ్లల్లో వాడుతున్న సౌరవిద్యుత్ పనితీరును చంద్రబాబు స్వయంగా పరిశీలించి.. వారి కుటుంబ సభ్యులతో కలిసి టీ తాగారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సోలార్ విద్యుత్ పనితీరును వివరించారు. లబ్ధిదారులు, గ్రామస్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. 'సూర్యఘర్ పథకంతో భవిష్యత్‌లో కరెంటు బిల్లు కట్టే భారం ఉండదు. ప్రతి ఇల్లూ నెలకు 200 యూనిట్లు ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంది. మిగులు కరెంటుతో ఏడాదికి రూ.4 వేల ఆదాయం వస్తుంది' అని ఆయన చెప్పారు. జూన్‌లోగా కుప్పానికి హంద్రీ–నీవా జలాలను తీసుకొస్తామన్నారు. ఆ తర్వాత.. నియోజకవర్గాన్ని కాలుష్యరహితంగా తయారుచేసే 'నెట్ జీరో' కాన్సెప్ట్‌పై కాన్పూర్ ఐఐటీ ప్రతినిధులతో ఎంవో యూ కుదుర్చుకున్నారు. చీగలపల్లెలో 'ఆర్గానిక్ కుప్పం' కార్యక్రమంలో వ్యవసాయం చేస్తున్న రైతులతో చంద్రబాబు మాట్లాడారు. రాత్రికి ద్రవిడ యూనివర్సిటీకి చేరుకుని టీడీపీ శ్రేణులతో సీఎం సమావేశమయ్యారు.

# ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

ఈ నేపథ్యంలో, మోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష చేపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం అధికారులతో సమావేశం నిర్వహించారు.

మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. బహిరంగ సభకు తీసుకువెళుతున్న ప్రతి ఒక్కరిని మరల సురక్షితంగా వారి గ్రామంలో దించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులు పర్యవేక్షణకు సంబంధించి కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగులో ఇబ్బందులు రాకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, అందరి సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామన్నారు.

హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మండలాల నుంచి వచ్చే వాహనాలు ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని, రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# వ్యాపార సముదాయాల నుండి చెత్త సేకరణ పక్కగా చేయాలి.





## పార్కులను శుభ్రంగా ఉంచాలి.
## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 6 పల్లె వెలుగు**
నగరంలో వ్యాపార సముదాయాలు, అపార్ట్మెంట్లు నుండి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే పార్కులను శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో అభివృద్ధి పనులు, ఇంటింటి చెత్త సేకరణ, పన్నుల వసూళ్లు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వినతుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులతో సోమవారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి చెత్త సేకరణ లాగానే అన్ని హెటల్స్, వ్యాపార సముదాయాల వద్ద వేర్వేరుగా చెత్త సేకరణ చేయాలని అన్నారు. వేరు చేసిన చెత్తను అందరూ నగరపాలక సంస్థ సిబ్బందికి అందించేలా చూడాలని అన్నారు. నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తున్న పార్కులను శుభ్రంగా ఉంచాలని అన్నారు. పార్కులు, స్కూల్స్ లో మరుగుదొడ్లు లేవని ఫిర్యాదులు వస్తున్నాయని, అంచనాలు సిద్ధం చేస్తే మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మొదటిదశలో రోడ్లలో గుంతలు పూడ్చడం జరిగిందని, ఇప్పుడు గుర్తించినవి కూడా త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వీటన్నింటినీ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. పన్నులను సకాలంలో వసూలు చేయాలని అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చిన వినతులు సకాలంలో పరిష్కరించాలని అన్నారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణ, నాణ్యమైన భోజనం అందించేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని సక్రమంగా ఉన్నవి పరిశీలించి టి.డి.ఆర్. బాండ్ల తయారీకి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు అందరూ సమన్వయం చేసుకుని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖాధికారి హరికృష?, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, మేనేజర్ హాసిమ్, డి.ఈలు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు

# జనవరి 8న జరగాల్సిన శారీరక దారుఢ్య పరీక్షలు జనవరి 11కి వాయిదా

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**విజయనగరం చీఫ్ బ్యూరో, జనవరి 6 పల్లె వెలుగు** స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాలకు జనవరి 8న విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించాల్సిన పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలను జనవరి 11వ తేదీకి రాష్ట్ర పోలీసు నియామక మండలి వాయిదా వేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం తెలిపారు. వైకుంఠ ఏకాదశి మరియు శాంతిభద్రతల పరిరక్షణ విధులను పోలీసుశాఖ నిర్వహించాల్సి ఉన్నందున జనవరి 8న విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించాల్సిన పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలను జనవరి 11న నిర్వహిస్తామన్నారు. కావున, జనవరి 8న పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు హాజరుకావాల్సిన అభ్యర్ధులు జనవరి 11న ఉదయం 5 గంటలకు యధావిధిగా పరేడ్ గ్రౌండు నందు హాజరుకావాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు. కావున, అభ్యర్ధులు ఈ మార్పును గమనించి, గతంలో తమకు కేటాయించిన జనవరి 8వ తేదీకి బదులుగా జనవరి 11న పోలీసు పరేడ్ గ్రౌండు నందు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు యధావిధిగా హాజరుకావాలని జిల్లాఎస్పీ వకుల్ జిందల్ ఒక ప్రకటనలో కోరారు.

# సొమ్ము ఒకడిది, సోకు ఒకడిది

## ఇసుక అనుమతులు ఒకచోట
## రవాణా మరోచోట
## పెన్నా నదిలో ఇసుక డంపింగ్
## భారీ వాహనాలతో ఇసుక రవాణా



**, కడప ప్రతినిధి జనవరి,6 పల్లె వెలుగు**
సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్నట్టుగా ఇసుక దందా కొనసాగుతుంది ఇసుక రవాణా తవ్వకాలకు ఒంటిమిట్ట మండలం గొల్లపల్లి పెన్నా ప్రాంతంలో హద్దులు, ఏర్పాటు చేశారు నిబంధనలు ఉల్లంఘించి సిద్ధవటం మండలం పెన్నా నది తీరప్రాంతాలలో జోరుగా ఇసుక రవాణా చేయుటకు వేగవంతంగా పనులు సాగుతున్నాయి మండలంలోని జంగాలపల్లె పెన్నా నదిలో ఇసుక తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి జెసిబి యంత్రాలతో పెన్నా నదిలో ఇసుక డంపింగ్ ఏర్పాటు చేసి టిప్పర్లతో ఇతర జిల్లాలకు ఇసుక తరలించడానికి జోరుగా కొనసాగుతుంది రాష్ట్ర ప్రభుత్వం ఒంటిమిట్ట మండలం గొల్లపల్లి పెన్నా నదిలో ఇసుక రవాణా తవ్వకాలకు అనుమతులు మంజూరు చేశారు కొంతమంది అక్రమార్కులు జంగాలపల్లి పెన్నా నది తీర ప్రాంతంలో ఇసుక రవాణా చేయుటకు రహదారులు ఏర్పాటు చేసి జెసిపి యంత్రాలతో ఇసుక డంపింగ్ ఏర్పాటుచేసి టిప్పర్లతో తరలించడానికి ఇసుక అక్రమ దారులు పనులు కొనసాగిస్తున్నారు మండల పరిధిలో ఇసుక తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అనుమతులు మంజూరు చేయలేదు మండల అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదని పలువురు విమర్శిస్తున్నారు

## జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించిన అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్



**బాపట్ల చీఫ్ బ్యూరో జనవరి 6 పల్లె వెలుగు** జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్నిజిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జనవరి 6న సోమవారం అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారుల వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించారు. వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి, నిర్దిష్ట గడువులోపు చర్యలు తీసుకోని, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యల పై 37 అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## స్కూళ్లకు సంక్రాంతి సెలవులు


**నంద్యాల రూరల్, జనవరి 06 పల్లె వెలుగు**
తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పెద్ద పండగ. పల్లెల్లో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు సంక్రాంతికి సొంతూళ్లకు చేరుకుంటారు.
పండక్కి ఊరెళ్లేందుకు నెల రోజుల ముందుగానే ప్లాన్ చేసుకుంటారు. ట్రైన్స్, బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్లు చేసుకుంటారు. ఇక సంక్రాంతి పండగ అంటే విద్యార్థులు కూడా ఎగిరి గంతేస్తుంటారు. తెలుగు రాష్ట్రాల్లో దసరా పండగ తర్వాత సంక్రాంతికి ఎక్కువగా సెలవులు ఇస్తుంటారు. దీంతో ఆ పండగ అంటే విద్యార్థులు ఎంజాయ్ చేస్తారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో సంక్రాంతి సెలవులపై ఇంకా క్లారిటీ రాలేదు. స్కూళ్లకు సంక్రాంతి సెలవులు తగ్గిస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. నిజానికి అకడమిక్ క్యాలెండర్లో జనవరి 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ఇచ్చారు. అయితే జనవరి 11న రెండో శనివారం, 12న ఆదివారం రానుంది. 13వ తేదీన భోగి, జనవరి 14వ తేదీన మకర సంక్రాంతి రోజున జనరల్ పబ్లిక్ హాలిడేస్ ప్రకటించారు. ఇక జనవరి 15న కనుమ పండుగ సందర్భంగా ప్రభుత్వం ఆప్షనల్ హాలిడే ఇచ్చింది. కాబట్టి ఈరోజున కూడా కొన్ని పాఠశాలలు సెలవు ప్రకటించే అవకాశం ఉంది. ఇవన్నీ కలుపుకుంటే.. స్కూళ్లకు వరుసగా 7 రోజులు సెలవులు వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ ఏడు రోజుల సెలవులపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. దీంతో కొంత గందరగోళం నెలకొంది. త్వరలోనే సెలవులపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసే ఛాన్స్ ఉంది. అటు ఏపీలో సంక్రాంతి సెలవులపై క్లారిటీ వచ్చింది. జనవరి 10 నుంచి 19 వరకు సెలవులు ప్రకటించారు. ఏపీలో సంక్రాంతి సెలవులు తగ్గిస్తారనే ప్రచారం జరిగింది. గతేడాది కురిసిన వర్షాలకు సెలవులు ఇవ్వగా.. సంక్రాంతి సమయంలో వాటిని కవర్ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందనే చర్చ జరిగింది. అయితే సెలవులు తగ్గించే యోచన లేదని ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు జనవరి 10 నుంచి 19 వరకు 10 రోజులు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. త్వరలోనే తెలంగాణ సంక్రాంతి సెలవులపై కూడా క్లారిటీ రానుంది.

## నేడు రుద్రవరంమండల సర్వసభ్య సమావేశం.



**రుద్రవరం. జనవరి 6 పల్లె వెలుగు** నేడు రుద్రవరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ బాలస్వామి అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు వారి వారి ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు. అలాగే జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

# హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు ఇవే.. పిల్లలపైనే దీని ప్రతాపం



**నంద్యాల రూరల్, జనవరి 06పల్లె వెలుగు** కరోనా మహమ్మారి సృష్టించిన అల్లకల్లోలాన్నీ ఎప్పటికీ మర్చిపోలేము. ఐదేళ్ల వరకు ఇప్పటికీ కరోనా కేసులు బయటపడుతూనే ఉన్నాయి. కరోనా కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య కూడా లక్షల్లోనే ఉంది. ఇప్పుడు చైనాలో మరొక అలాంటి ప్రాణాంతక వైరస్ పుట్టింది. దాని పేరే హ్యూమన్ మెటాన్యూమో వైరస్. దీన్ని హెచ్ఎంపివి (%ఎవీూఎ%) అని పిలుస్తారు. ఈ కొత్త వైరస్ కు చెందిన కేసులు ఉత్తర చైనాలో అధికంగా నమోదవుతున్నాయి. ఈ వైరస్ సోకిన వారిలో కూడా కోవిడ్ 19 లక్షణాలే కనిపించడం అందరిని ఆందోళనకు గురిచేస్తుంది. ఇప్పుడు మలేషియాకు ఈ వైరస్ చేరుకుంది. తాజాగా మన దేశంలో కూడా ఒక చిన్నారిలో హెచ్ఎంపీవీ లక్షణాలు బయటపడ్డాయి. బెంగుళూరులోని ఎనిమిది నెలల చిన్నారికి ఈ వైరస్ సోకినట్టు అనుమానిస్తున్నారు.

**డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిక** ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా చైనాలో పుట్టిన ఈ వైరస్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని దేశాలను హెచ్చరించింది. సోషల్ మీడియాలో చైనాలో ఈ వైరస్ బారిన పడి ఆస్పత్రులు చుట్టూ తిరుగుతున్న వారి వీడియోలు వైరల్ గా మారాయి. ఫ్లూ వంటి లక్షణాలు ఈ రోగుల్లోనూ కనిపిస్తున్నాయి.

తొలిసారి చైనాలో డిసెంబర్ మూడో వారంలో శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్టు చైనా ప్రభుత్వం గుర్తించింది. వారిలో హ్యూమన్ మెటానిమో వైరస్, రైనో వైరస్ కేసులు అధికంగా ఉన్నట్టు గుర్తించింది. ముఖ్యంగా 14 లోపు వయసున్న చిన్నారుల్లో ఈ వైరస్ అధికంగా ఉన్నట్టు కనుగొన్నారు. దీంతో చైనా సరిహద్దు దేశాల్లో ఆందోళన పెరిగిపోయింది. చైనా నుంచి కరోనా వైరస్ అన్ని దేశాలకు ప్రయాణించి ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. ఇంకా ఆ జ్ఞాపకాల నుంచి బయటికి రాకముందే ఇప్పుడు చైనాలో మరొక వైరస్ పుట్టడం ఆరోగ్య వ్యవస్థను భయపడుతోంది.

**వైరస్ లక్షణాలు, చరిత్ర** హెచ్ఎంపీవీ వైరస్ సోకితే జ్వరం, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇది ఒక శ్వాసకోశ వ్యాధి. ఇది తీవ్రంగా మారి బ్రాంకైటిస్, న్యుమోనియా వంటి వాటి బారిన కూడా పడతారు. ఈ ఇన్ఫెక్షన్ స్వల్పకాలం ఉండవచ్చు, లేదా దీర్ఘకాలం ఉండవచ్చు. ఇది కూడా ఒక మనిషి నుంచి ఒక మనిషికి చాలా సులువుగా సోకుతుంది. దగ్గు, ముక్కు ద్వారా, లాలాజలం ద్వారా కణాలు గాలిలో ప్రయాణించి ఇతరులకు చేరుకుంటాయి. షేక్ హ్యాండ్ ఇవ్వడం, కౌగిలించుకోవడం, ఒకరినొకరు తాకినప్పుడు...ఇది మనిషి నుండి ఇంకో మనిషికి సులువుగా చేరుతాయి. ముఖం, ముక్కు, కన్ను, నోటి ద్వారా ఈ వైరస్ శరీరంలో చేరుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ మళ్లీ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం వచ్చింది. ఎవరీ షేక్ హ్యాండ్ ఇవ్వడం మానేయాలి. మాస్క్ పెట్టుకోవడం మొదలుపెట్టాలి.

**హెచ్ఎంపీవీకి చికిత్స ఏంటి?** చాలా కేసుల్లో తగిన విశ్రాంతి, డీహైడ్రేషన్ కాకుండా చూసుకోవడం ద్వారా నయమవడం గుర్తించారు. కొన్ని కేసుల్లో మాత్రం హాస్పిటల్ లో చికిత్స అవసరమవుతుంది. వెంటిలేటర్ ద్వారా చికిత్స అందించినట్టు గణాంకాలు చెబుతున్నాయి. హెచ్ఎంపీవీ వైరస్ కొత్తదేం కాదు. 2001లో నెదర్లాండ్స్ లో ఈ వైరస్ ను గుర్తించినట్టు అమెరికన్ లంగ్ అసోసియేషన్ పేర్కొంది.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. వాటికి అనుగుణంగా మసులుకోవడం మంచిది..

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి





### అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

### జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**కడప, చీఫ్ బ్యూరో జనవరి,6 : పల్లె వెలుగు** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో ప్రజల నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అర్జీలను స్వీకరించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంత ృప్తి చెందేలా నిరీ?త గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంత ృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని

చాపాడు మండలం చిన్న గురువలూరు గ్రామానికి కు చెందిన జాంబరప్ గురయ్య ఎఫ్ పి షాపు ను తనిఖీ చేసి 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందిని తిరిగి చౌక దుకాణం ఇవ్వవలసిందిగా మనవి చేస్తూ అభ్యర్తించారు. సిద్దవటం మండల ఖాజీపల్లి గరమానికి చెందిన దుంపల పవన్ కుమార్ రెడ్డి గ్రామంలోని స్మశానవాటికకు ప్రజలు వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే దారి కల్పించి సిసి రోడ్డు ను పి ఐ యు నిధుల నుండి నిర్మాణం చేయాలనిభ్యర్తించారు. రాజుపాలెం మండలం కొర్రపాడు గ్రామానికి చెందిన డి. రవీంద్ర గ్రామమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు వ్యవసాయ, 2 గడ్డివాములు పడి కాలిపోయినవని ప్రభుత్వం నుండి నష్ట పరిహారం మంజూరు చేసి ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, జిల్లా వ్యవసాయశాఖాధికారి నాగేశ్వరరావు, ఎస్డీసిలు వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పౌర గుర్తింపు సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి



**కర్నూలు పల్లె వెలుగు** . ప్రభుత్వ ప్రయోజనాలు పొందుతూ ఏ సచివాలయ పరిధిలో నమోదు కాని పౌరులను త్వరితగతిన గుర్తించి, వారు తమ సచివాలయ పరిధిలో ఉన్నట్లు ధ ృవీకరించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రత్యేక అధికారులు, సచివాలయ సిబ్బందితో కమిషనర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వివిధ రకాల ప్రయోజనాలు పొందుతూ, ఏ సచివాలయ పరిధిలో నమోదు కాని పౌరులు నగరంలో దాదాపు 47,700 మంది వరకు ఉన్నారని, వారి వివరాలు ప్రభుత్వం ఆయా సచివాలయాలకు పంపించనున్నారు. వారిని గుర్తించి తమ సచివాలయ పరిధిలో ఉన్నట్లు సిబ్బంది ధ ృవీకరించాలని పేర్కొన్నారు. ఈ సర్వే త్వరితగతిన పూర్తి చేసేందుకు నగర పౌరులు సైతం సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష?, సూపరింటెండెంట్ మంజూర్ బాష, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి



### పి.జి.ఆర్.ఎస్ వచ్చిన అర్జీలను గడవు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.

### అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి.

### ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు:-

**ఆదోని, జనవరి 06:- పల్లె వెలుగు** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం – పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంత ృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం – పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు.

**మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని. :-**

1. ఆదోని మండలం పెసల బండ గ్రామానికి చెందిన గంగమ్మకు సంబంధించి సర్వేనెంబర్ 335/బి నందు 3.22 మరియు 335/సి నందు 1:00 మొత్తం 4:00 ఎకరాల భూమి ఉండగా ఆన్లైన్ నందు 2.80 ఎకరాల మాత్రమే ఉన్నది. దయతో విచారణ చేసి మిగిలిన భూమిని ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు.

2. ఆదోని మండలం నాగలాపురం గ్రామానికి చెందిన లక్ష్మి కి సంబందించి సర్వే నంబర్ 638 నందు 1.00 ఎకరా భూమి డి పట్టా ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రస్తుతం సదరు భూమి ఆన్లైన్ నందు ప్రభుత్వ భూమిగా ఉన్నది. దయతో విచారణ చేసి నా యొక్క పేరును ఆన్లైన్ నందు నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు.

3. కౌతళం మండలం కమవరం గ్రామానికి చెందిన శివలింగప్ప సంబంధించి నా యొక్క వయసు



60 సంవత్సరాలు పై బడి ఉన్నది ప్రస్తుతం ప్రభుత్వ పింఛన్ మంజూరు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు.

4. మంత్రాలయం మండలం కళ్లుదేవకుంట గ్రామానికి చెందిన రామలింగప్ప సంబంధించి సర్వేనెంబర్ 42ఏ2బి1 నందు 1.80 ఎకరాల భూమి కి సర్వే చేసి హద్దులు చూపించాలని అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలన అధికారి కె. వసుంధర, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వాయర్స్ శ్రీనివాసరాజు, వేణు సూర్య, డిఎల్పిఓ నూర్జహాన్, గ ృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి కుమార్, డిప్యూటీ డీఈవో వెంకటరమణారెడ్డి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ వుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు ల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ఆడిట్ చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు పల్లె వెలుగు** ..రెవెన్యూ సదస్సు ల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారంపై కలెక్టర్ సమీక్షిస్తూ ఓర్వకల్లు మండలానికి సంబంధించి మండల సర్వేయర్ వద్ద 165 పెండింగ్ లో ఉన్నాయని, సర్వేయర్ ఏం చేస్తున్నారని కలెక్టర్ ఓర్వకల్లు తహసీల్దార్ ను ప్రశ్నించారు.. రెవెన్యూ సదస్సులు పూర్తికావచ్చాయి అయినా ఒక్క అర్జీ కూడా పరిష్కారం చేయలేదని, కలెక్టర్ అసంత ృప్తి వ్యక్తం చేశారు.. మద్దికెర మండలానికి సంబంధించి 81,ఎమ్మిగనూరు 130, పత్తికొండ 80, , కౌతాళం 98, పత్తికొండ 80, ఆలూరు111, ఆదోని 37, కర్నూలు 125, గోనెగండ్ల 59 పెండింగ్ ఉన్నాయని, అర్జీలనుపరిష్కరించకుండా ఏం చేస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు..రెండు రోజుల్లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.పీజీఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ ఇంకా ఎటు టు వ్యూ ఆప్షన్ లో 53 పెండింగ్ ఉన్నాయని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు..సర్వే శాఖకు సంబంధించి లాగిన్ లో వచ్చిన అర్జీలను ఇంకా చూడలేదని, అలాగే డీఎస్ఓ, రిజిస్ట్రేషన్ శాఖల్లో కూడా పెండింగ్లో ఉన్నాయని, చూడడంలో జాప్యం చేయకూడదని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.. సీఎంవో ఫిర్యాదుల కు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సబ్ కలెక్టర్, ఆర్డీవో,హౌసింగ్ పీడీ, ట్రెజరీ అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ కు సంబంధించి వచ్చిన అర్జీలను ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ నిర్వహించి, సక్రమంగా పరిష్కారం అవుతున్నాయా లేదా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు ...వచ్చే సోమవారానికి ఆడిట్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అర్జీదారుల కొరకు ఏర్పాటు చేసిన వసతులను, దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన వీల్ చైర్స్ ను కలెక్టర్ పరిశీలించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి,బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 39 వినతులు.



### కమిషనర్ ఎన్.మౌర్య.

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 6 పల్లె వెలుగు**

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుండి 39 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. టౌన్ క్లబ్ పక్కన రోడ్డు వెడల్పు కోసం తీసుకున్న స్థలానికి టి.డి.ఆర్. బాండ్ ఇవ్వాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కోరారు. కాగా తాము కొర్లగుంట మారుతినగర్ నందు నివసిస్తున్నానని, రికార్డుల్లో ముత్యలరెడ్డి పల్లి న్యూ మారుతి నగర్ గా నమోదు అయినదని మార్పు చేయాలని కోరారు. టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, రాజీవ్ గ ృహకల్ప కింద ఇంటికోసం డబ్బులు కట్టామని ఇల్లు రాలేదు మా నగదు మాకు ఇవ్వాలని కోరారు. తాను మాజీ సైనికుడిని నాకు గ ృహ నిర్మాణ పథకంలో ఇల్లు ఇప్పించాలని, శివజ్యోతి నగర్ నందు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వలన చుట్టూ పక్కల బోర్లలో నీరు రావడం లేదని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వేపల్లి రాధాక ృష?న్ హైస్కూల్ ను జూనియర్ కాలేజీగా అప్గ్రేడ్ చేయాలని, శెట్టిపల్లి పట్టాదారులకు రెండ్లు సెంట్లు స్థలం ఇవ్వాలని, పోస్టల్ కాలనిలో చెట్లు తొలగించాలని, సి.సి రోడ్లు వేయాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ




కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, మేనేజర్ హాసిమ్, హార్టికల్చర్ ఆఫీసర్ హారిక ృష?, డి.ఈ.లు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు సెల్ ఫోన్ కు బానిసలు కావొద్దు



## క్రమశిక్షణతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యం
## వేమన శతకాల పుస్తకాల ఆవిష్కరణ
## విశ్రాంత ప్రిన్సిపల్ కృషా?రెడ్డి

**నందికొట్కూర్ జనవరి 6 ( పల్లె వెలుగు**)విద్యార్థులు క్రమశిక్షణ ద్వారా అదుతేమైన ఫలితాలు సాధ్యమని విశ్రాంత ప్రిన్సిపల్ కృషా?రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ ను, గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేసిన కర్నూల్ కు చెందిన విశ్రాంత ప్రిన్సిపల్ కృషా?రెడ్డి మోటివేషన్ క్లాస్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని లక్ష సాధనకై నిరంతరము శ్రమ చేసినట్లయితే అదుతేమైన ఫలితాలను సాధించవచ్చునని దీనికై విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించవలసిన అవసరము ఉందని ఆ దిశగా విద్యార్థులు ఇష్టంతో కష్టపడి మంచి ఫలితాలను సాధించాలని ఆయన కోరారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా ఉజ్వలమైన భవిష్యత్తు పై దృష్టి సాధించాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాల పూర్వపు విద్యార్థి అయిన పోచా నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రోగ్రెస్ ను, పిల్లలు పాఠశాలలో హాజరయ్యే విధానము,అక్కడ వారు విద్యను అభ్యసించే విధానాన్ని , వివిధ పరీక్షల్లో సాధిస్తున్న ప్రగతిని ఎప్పటికప్పుడు ప్రధానోపా ధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందంతో మాట్లాడుతూ తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. సెల్ ఫోన్లు, యూట్యూబ్ , సినిమాల ప్రభావం వల్ల విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా, చిత్ర ,విచిత్రమైన కటింగులపై దృష్టి పెట్టకుండా క్లాసులు పై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. అనంతరము విశ్రాంత ప్రిన్సిపల్ కృషా?రెడ్డి , నాగిరెడ్డి వేమన శతకపు పుస్తకాలను ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విశ్రాంత ప్రిన్సిపల్ కిష్టారెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జుబేదా పాఠశాల పూర్వపు విద్యార్థి నాగిరెడ్డి మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మహమ్మద్ హుస్సేన్ లు దృశ్యాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జుబేదా , ఉపాధ్యాయులు రఫీ అహ్మద్, గణిత ఉపాధ్యాయుడు ఈశ్వరయ్య, అల్లి హుస్సేన్, నౌమాన్ హుస్సేన్, హబీబుల్లా, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మహమ్మద్ హుస్సేన్ ల్యాబ్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు



## రైతుల కష్టాలు చూడండి రోడ్డు గుంతలు పూడ్చండి



**దొర్నిపాడు జనవరి 7 పల్లె వెలుగు న్యూస్** దేశానికి వెన్నెముకల నిలిచి ఆరుకాలం శ్రమించి పంటలు పండించి ప్రజలకు పట్టేడుఅన్నం పెట్టే రైతుల కష్టాలు చూసి ఆర్ అండ్ బి రహదారిలో పడిన గుంతలు పూర్చండి మహా ప్రభో అంటూ ఉయ్యాలవాడ ,దొర్నిపాడు గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు కోరుతున్నారు వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామం నుండి మాజీ ఎంపీ పోజా బ్రహ్మానందరెడ్డి గ్రామమైన ఉయ్యాలవాడ వరకు రైతులు ప్రజల సౌకర్యార్థంబస్సు ప్రయాణం కొరకు ఆర్ అండ్ బి రోడ్డును ఏర్పాటు చేశారు వేసిన కొన్ని సంవత్సరాలకే గుంతల మయంగా మారి వాహనాల రాకపోకలు నడకకు నరకయాతనంగామారిందని అదేవిధంగా రైతుల పండించిన పంటను ఇండ్లకు చేరువేసుకోవాలంటే దారి సౌకర్యం సరిగా లేక అష్ట కష్టాలు పడుతూ రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, గత ప్రభుత్వంలో రోడ్డు అద్వానంగా మారిన విషయం రాక పోకలకుఇబ్బందికరంగా ఉందని మాజీ ఎంపీ దృష్టికి తీసుకొనివెళ్లిన ఫలితం శూన్యం అంటున్నారు రైతులు ఇప్పుడైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయించి రైతులరాకపోకల సౌకర్యాలు కల్పించాలని వారు కోరుతున్నారు రహదారికి ఇరువైపులా సుమారు 500 ఎకరాల పైగాసాగుభూమి కలదు ఇందులో పండిన పంటను ఇండ్లకు చేరవేసుకునేందుకు రోడ్డు సౌకర్యం సరిగా లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## మిట్టకందాల గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టిన గ్రామ సర్పంచ్.

**పాములపా డిసెంబర్ 06 పల్లె వెలుగు** పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో గ్రామ సర్పంచ్ చింతల.నారాయణ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో పారిశుధ్య పనులు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మిట్టకందాల గ్రామ సర్పంచ్ చింతల నారాయణ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలోని రోడ్లు, కృషా?రావుపేట రోడ్డు, వాడాల రోడ్డు, మద్దూరు రోడ్ సర్కిల్ లలో జెసిబి సహాయంతో చెత్తాచెదారాన్ని, ముళ్లపోదలను తొలగించి, రోడ్ల గుంతలను పూడ్చడం జరిగిందన్నారు. మా గ్రామాన్ని పారిశుధ్య రహిత, పచ్చదనం-పరిశుభ్రతతో సంపూర? పర్యావరణాన్ని రక్షించడమే నా బాధ్యత అని చింతల.నారాయణ అన్నారు. గ్రామ ప్రజలు కూడా చెత్తాచెదారాన్ని ఏక్కడ దంటే ఆక్కడ రోడ్లమీద వేయకుండా, మురికి నీళ్లను రోడ్లమీదకి వదలకుండా జాగ్రత్తలు తీసుకొని నాకు సహకరించవలసిందిగా కోరుచున్నాను.



## పూర్తి అంగవైకల్యం గల లబ్దిదారుల పింఛన్లపై విచారణ



**కొత్తపల్లి: జనవరి 06 పల్లె వెలుగు** మండలంలోని ఆయా గ్రామాలలో పూర్తి అంగవైకల్యం కలిగి మంచానికే పరిమితమైన లబ్దిదారులకు అందుతున్న పింఛన్లపై సోమవారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వైద్యాధికారులు విచారణ చేపట్టారు. ప్రవీణ్ కుమార్ ఆర్థోపెడిక్ వైద్యుడు కళ్యాణదుర్గం, నాగర్జున రెడ్డి జనరల్ మెడిసన్ డాక్టర్ జీజీ హెచ్ అనంతరపురం జిల్లా నుంచి మండలంలోని గోకవరం వైద్యుడు విజయేంద్రతో కలసి బృంధంగా ఏర్పడి విచారణ చేపట్టారు. మండలంలోని గువ్వలకుంట్ల, జి. వీరాపురం, కొత్తపల్లి, ఎదురుపాడు గ్రామాలలో స్వయంగా లబ్దిదారులను కలసి వారికి శారీరక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పూర్తి అంగవైకల్యం ఉండి రూ.15 వేలు పింఛన్ పొందుతున్న వారు 10 మంది ఉన్నారన్నారు. వారు నిజంగానే అంగవైకల్యంతో బాధపడుతున్నార అన్న విషయాలను క్షుణ?ంగా శారీరక పరీక్షలతో పరీక్షించామన్నారు. ఇందులో ఇద్దరి వివరాలు మాత్రమే ఆన్లైన్ ఆయ్యాయన్నారు. సర్వర్ సమస్య ఉండడంతో మిగిలిన వాటిని వెంటనే ఆన్లైన్ చేస్తామని చెప్పారు. హెల్త్ సూపర్వైజర్ గుర్రప్ప, వీరివెంట ఏఎన్ఎం సరిత, వైద్యసిబ్బంది శ్రీరాములు నాయక్, రవి, సచివాలయ సిబ్బంది అనీల్, మద్దిలేటిలు ఉన్నారు.



## కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు పై ప్రత్యేక సర్వే చేపట్టాలి....
## ఎఫ్ డి పి నోడల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి..

**చాగలమర్రి, జనవరి 6 పల్లె వెలుగు**

ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు కుష్ఠి వ్యాధి కేసుల గుర్తింపు పై వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు ప్రత్యేక సర్వే చేపట్టాలని ఎఫ్డిపి నోడల్ ఆఫీసర్, చాగలమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిడిఓ డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి ఆదేశించారు. సోమవారం ఆశా డే సందర్భంగా చాగలమర్రి ప్రాథమిక వైద్యశాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్యశాలలోని సభా భవనంలో సమావేశమై పలు అంశాలను చర్చించి ఆరోగ్య కార్యకర్తలకు సిబ్బందికి ఆశ వర్కర్లకు సూచనలు ఇచ్చారు. అనంతరం డాక్టర్ జగదీష్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ కుష్ఠి వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే 2 వసారి చేపడుతున్నామన్నారు. ఆశా వర్కర్లు వాలంటీర్లు ఒక బృందంగా ఏర్పడి ఇంటింటా సర్వే నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్క ఇంటిలోని వ్యక్తులకు చర్మంపై స్పర్శ లేని మచ్చలు ఉండటం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, వేసుకున్న చెప్పులు జారిపోవడం, వంటి లక్షణాలు గుర్తించాలన్నారు. అనుమానిత లెప్రసీ కేసులను ప్రతిరోజు ప్రాథమిక వైద్యశాలకు పంపించి నిర్ధారణ చేసుకోవాలని



సూచించారు. షుగర్ బీపీ క్యాన్సర్ వ్యాధి లక్షణాల నిర్ధారణ కొరకు వైద్య పరీక్షలు నిర్వహించి ఎన్సిడిసిపి ఏపీ నందు నమోదు చేయాలన్నారు. వారంలో ఐదు రోజులు వ్యాధి లక్షణాలున్న సందర్శించాలన్నారు. ఆర్ బి ఎస్ కే కార్యక్రమం ద్వారా ప్రతి గురువారం, శనివారం, పాఠశాలలోని విద్యార్థుల వద్దకు వెళ్లి 4%ల% కేసుల కోసం పరీక్షించాలన్నారు. పుట్టుకతో వచ్చే వ్యాధి లోపాలను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రులకు రెఫర్ చేయాలని ఆదేశించారు. గర్భవేతులను గుర్తించి తగు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ అంజలి సిహెచ్ఓ రమణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, హెల్త్ సూపర్వైజర్లు రామలింగారెడ్డి వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, ఎం ఎల్, హెచ్ పీ లు, ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## వాసవి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా.

**చాగలమర్రి , జనవరి 6 పల్లె వెలుగు** నిరుద్యోగ యువతీ యువకుల కోసం , వారి జీవన విధానంలో మార్పు కోసం ఈనెల 9న స్థానిక వాసవి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వివిధ కంపెనీల ఆర్గనైజర్ నితిన్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా జాబ్ మేళా కరపత్రాన్ని విడుదల చేశారు. జాబ్ మేళా నిర్వహిస్తున్న శుభ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ షాబుద్దీన్ మాట్లాడుతూ మీద కంపెనీల యాజమాన్యం కళాశాలలో జాబ్ మేళా నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కళాశాల సెక్రటరీ పుల్లారెడ్డి మాట్లాడుతూ 47 సంవత్సరా లు సుదీర్ఘ కాలంగా చాగలమర్రి ప్రాంతంలోనే గాక కడప జిల్లాలోని వివిధ ప్రాంతాలలో విద్యతోపాటు ఉపాధి అవకాశాలు అందించిన ఘనత కళాశాల దేనని అన్నారు. ఈ



కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రఘురాం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మహేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయక నిధి కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సీఎం నారా చంద్రబాబునాయుడు గారు...



**సిరివెళ్ల( పల్లె వెలుగు )నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ...**515000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు....సిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి కి 63,000ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన మిద్ద నడిపి హుస్సేన్ కి 2,03,000 రుద్రవరం మండలం ముత్తులూరు గ్రామానికి చెందిన సంఘపుల్లయ్యకి 1,39,000 చాగలమర్రి పట్టణానికి చెందిన నీరు కట్టు నసీరాకు 30,000 ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన అమరావతి విజయ కుమారికి 80,000 సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబాలందరూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి సీఎం నారా చంద్రబాబునాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల నాగేశ్వరరావు, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విలేఖరి రవి మృతి పట్ల తీవ్ర దిగ్రారేతి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 06 పల్లె వెలుగు** :విలేఖరి రవి మృతి పట్ల తీవ్ర దిగ్రారేతి వ్యక్తం చేసిన ఆవాజిల్లా కార్యదర్శి మస్తాన్వలి.రవి విలేకరి అయినప్పటి నుండి మాకు దగ్గరగా ఉంటూ మా వార్తలన్నిటిని ప్రచురించేవారు .ఈనాడు పత్రిక పేరు ఉందని గర్వపడేవాడు కాదు అటువంటి వారు అకాల మరణం పట్ల బాధను వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి నంద్యాల జిల్లా కార్యదర్శి మస్తాన్వలి ఆవాజ్ తెలియ జేశారు.



## నియోజవర్గంలో ఎస్సీ ఓటర్ల తుది జాబితా : తహసిల్దార్ శ్రీనివాసులు.

**నందికొట్కూరు జనవరి 6(పల్లె వెలుగు** భారత ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ మరియు ఆంధ్రప్రదేశ్ కలెక్టర్ జిల్లా మరియు ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025లో భాగంగా నందికొట్కూరు నియోజవర్గం ఎస్సీ తుది ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని తహసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ ఎస్సీ తుది జాబితా ప్రచురణ పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.



నూతనంగా ప్రచురించిన ఎస్సీ ఓటర్ల జాబితాలో పురుషులు 10,6,873 మంది, స్త్రీ లు 1,11 609, థర్డ్ జెండర్ 21 మంది, మొత్తం 2,18503 లతో కూడిన నూతన తుది జాబితా మండల తహసిల్దార్ కార్యాలయం నందు ప్రచురించడమైనదని తహసిల్దార్



తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు బద్దుల శ్రీకాంత్, టిడిపి నాయకులు కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, సిపిఎం నాయకులు నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు వి రఘురామమూర్తి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటు







### -ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడండి
### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. జనవరి 06 . పల్లె వెలుగు**):కొత్త సంవత్సరంలో నంద్యాల పట్టణంలోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా వివిధ అభివృద్ధి అంశాలపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నంద్యాల పట్టణంలోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయపు భవనంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ల్యాబ్, మెడికల్ పరికరాల కొరకు కలెక్టరేట్ నుండి 15 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల నిధులతో బ్లడ్ రిఫ్రిజిరేటర్స్ సెంట్రిఫ్యూజ్ , జీరో టిడిఎస్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు థైరాయిడ్ టెస్ట్ నిర్వహించేందుకు పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించి సచివాలయ సిబ్బందికి ఓరింటేషన్ కార్యక్రమం నిర్వహించి పుట్టిన బిడ్డకు జనన ధ్రువీకరణ పత్రాలు, మరణించిన వ్యక్తులకు మరణ ధ్రువీకరణ పత్రాలు నిరీ?త గడువులోగా సంబంధిత వ్యక్తులకు పత్రాలు పంపిణీ చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఈ కేవైసీ పూర్తి చేసి కంప్యూటరికరించేలా సచివాల సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఆత్మకూరు పట్టణంలో నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించే ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమానికి సంబంధించి ప్రతిరోజు మూడు లక్షల మంది వస్తున్న నేపథ్యంలో చేస్తున్న ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయడంతో పాటు, వైద్య శిబిరాలు, విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి డ్యూటీ పాసులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సర సందర్భంగా జిల్లా అధికారుల నుండి సేకరించిన స్టడీ మెటీరియల్ ను జిల్లాలోనీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో పదవ తరగతి చదువుతున్న 22,500 మంది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి జిల్లా అధికారి సంక్షేమ వసతిగృహానికి వెళ్లి స్టడీ మెటీరియల్ పపిణీ చేసి ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీరు?లయ్యేలా ఆశీర్వదించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే వారం నుండి పదవ తరగతి పరీక్షల సంసిద్ధతపై ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలతో తాను సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల ఉత్తీర?త శాతంలో 19వ స్థానంలో ఉన్నామని గుర్తు చేస్తూ సాధన, సంకల్ప బలం ఉంటే వంద శాతం ఉత్తీర?త సాధించడం కష్టమేమీ కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.



## రైతు వాణి నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల చేసిన సిఐ - ఎస్ ఐ.




**బేతంచెర్ల జనవరి 6 పల్లె వెలుగు** ఎపి రైతుసంఘం నంద్యాల జిల్లా 2025 సంవత్సరం నూతన రైతు వాణి క్యాలెండర్ ను 6/1/25 (సోమ వారం) న బేతంచెర్ల సీఐ. డి.వెంకటేశ్వర రావు, మరియు బేతంచెర్ల ఎస్ఐ. రమేష్ బాబు బేతంచెర్ల పోలీస్ స్టేషన్ నందు నూతన రైతువాణి క్యాలెండర్ ను విడుదల చేశారు. సీఐ,ఎస్ లకు పుష్ప గుచ్ఛం అందజేసి,శాలువా సన్మానం గావించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు, బేతంచెర్ల మండల రైతుసంఘం కార్యదర్శి పి.రామమోహన్,రైతు సంఘం నాయకులు పి.మధు సూధన్,బి.శ్రీని వాసులు,విజయ భాస్కర్, మధు ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు సాగుచేసిన పంటలు బాగా పండాలని, మంచి దిగుబడులు రావాలని, ప్రభుత్వం పంటలన్నింటిని మద్దతు ధరతో కొనుగోలు చేసి,రైతులను ఆదుకోవాలని నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని, టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలుచేయాలని,రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ,ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యములతో జీవించాలని, పోలీసు అధికారులు,రైతు సంఘం నాయకులు అందరూ కలిసి స్వీట్లు పంచుకొని ప్రజలందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి







### -ప్రతి అర్జీని క్షుణ?ంగా చదవండి
### -పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 170 సమస్యలు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 06 . పల్లె వెలుగు**):ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నిరీ?త కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వీకరించిన అర్జీలు అర్జీలను క్షుణ?ంగా చదివి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అర్జీదారునికి సరైన ఎండార్స్మెంట్ ఇస్తూ రసీదు పొందాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదులు రీఓపెన్ కావడానికి గల కారణాలకు సంబంధించి దాదాపు పది అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. 24 గంటల లోపల పరిష్కరించాల్సిన మూడు ఫిర్యాదులు, 34 రీఓపెన్ అయిన ఫిర్యాదులు, 20 సీఎంఓ కార్యాలయపు ఫిర్యాదులు, ఇంకా బియాండ్ ఎస్ఎల్ఏ లో ఉన్న అర్జీలపై తక్షణమే స్పందించి క్లియర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డీఈఓ కార్యాలయానికి సంబంధించి 24 గంటల నుండి 48 గంటల లోపల ఉన్న పెండింగ్ దరఖాస్తులన్నీ ఈరోజే క్లియర్ చేయాలని లేని పక్షంలో బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్తాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంకా ఎంప్లాయిస్ హౌస్ హెల్డ్ డేటాలో 93 వేల మంది నమోదు కాలేదని, నంద్యాల పట్టణంలోనే 21 వేల మంది ఉన్నారని ఆధార్ లింక్ చేసి హౌస్ హెల్డ్ డేటాలో నమోదు కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ సి విషు? చరణ్ మాట్లాడుతూ బండి ఆత్మకూరు, పాములపాడు, జూపాడుబంగ్లా, బనగానపల్లి, సంజామల మండలాలలో పెండింగ్ లో ఉన్న ఫ్రీ హెల్డ్ భూముల డేటాను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని ఆర్డీఓ, సంబంధిత తాసిల్దార్లను ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ స్వీకరించిన కొన్ని సమస్యలు**

ఆళ్లగడ్డ మండలానికి చెందిన వెంకటేశ్వర్లు తనకు జీవనాధారం ఏమి లేదని తనకు ప్రభుత్వ పింఛన్ మంజూరు చేయవలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. నందికొట్కూరు మండల వాస్తవ్యుడు శ్రీనివాసులు తన రెండు కాళ్ళు పనిచేయటం లేదని తాను ప్రస్తుతం వాకర్ సహాయంతో నడుస్తున్నానని ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదని తనకు మూడు చక్రాల సైకిల్ మంజూరు చేయవలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. నంద్యాల మండలం రైతు నగరానికి చెందిన షేక్ ఖజాబీకి సర్వే నంబర్ 113/2 లో 3 ఎకరాల భూమిలో 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నాననీ నా పేరు ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 170 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## రంగనాథుని ఆశీస్సులు ప్రజలకు ఉండాలి..!
### - శ్రీలక్ష్మీరంగనాథ స్వామిని దర్శించుకున్న.. గిత్త
### - సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన.. ఎమ్మెల్యే



**జూపాడుబంగ్లా జనవరి 6 పల్లె వెలుగు** జూపాడు బంగ్లా మండల పరిధిలోని తర్తూర్ గ్రామంలో ప్రజలకు నూతన సంవత్సరంలో శుభాలు జరగాలని శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి కోరుకున్నానని, అంతేగాక స్వామి ఆశీస్సులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లకు మెండుగా ఉండాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. సోమవారం జూపాడు బంగ్లా మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన తర్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీరంగనాథ స్వామిని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి లు దర్శించుకున్నారు. ముందుగా జూపాడు బంగ్లా తహశీల్దార్ చంద్ర శేఖర్ నాయక్ పుష్పగుచ్ఛం అందజేశారు .ఆలయ అధికారులు పూర?కుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం తర్తూరు గ్రామానికి చెందిన చిన్న ముంతల శిరోమణికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 81,000/-రూపాయలకు సంబంధించిన చెక్కును నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జూపాడు బంగ్లా మండల టిడిపి, కన్వీనర్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి నాయకులు రమణారెడ్డి , గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**నంద్యాల ప్రతినిధి. జనవరి 06 . పల్లె వెలుగు**):కుష్టి వ్యాధి నిర్ధారణ కోసం ఈనెల 20వ తేదీ నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు ఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ లో భాగంగా కుష్టి వ్యాధి నిర్మూలన గోడ పత్రికను కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్, డిఆర్ఓ రాము నాయక్, వైద్యాధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కుష్టి వ్యాధి నిర్ధారణ కోసం చేపట్టే ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు చురుకుగా పాల్గొని కుష్టి వ్యాధి లక్షణాలపై స్వీయ పరీక్షలు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, పొడి చర్మంపై బుడిపలు తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించి వైద్య కేంద్రాలకు తీసుకురావాలన్నారు. 2027 సంవత్సరం నాటికి కుష్టి వ్యాధి లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు దృఢ సంకల్పంతో సర్వే నిర్వహించాలన్నారు. సర్వేను హేతుబద్ధంగా నిర్వహించేందుకు 1611 బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. స్త్రీ లలో అనుమానిత రోగులను గుర్తించేందుకు ఆశ వర్కర్లను, మగవారిలో కుష్టి అనుమానిత రోగులను పరిశీలించేందుకు మగ వాలంటీర్లు ఏర్పాటు చేశామన్నారు. కుష్టి వ్యాధి ఎలా వస్తుంది, అపోహలు ఏమిటి, రోగిని ఎలా ఆదరించాలి, వ్యాధి లక్షణాలు గుర్తించి సంపూర? చికిత్స అందించేందుకు వైద్య బృందాలు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 85 మంది కొత్త రోగులను గుర్తించి వారికి చికిత్స నిర్వహించడం జరుగుతుందన్నారు. గత పదేళ్లల్లో 1757 మంది కుష్టి రోగులను గుర్తించి వైద్య చికిత్సలను అందించడం ద్వారా కోలుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్. వెంకటరమణ, లెప్రసి, ఎయిడ్స్,టిబి అధికారి డా.శారదాబాయి, పారామెడికల్ ఆఫీసర్ ఈజాజుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.




## నంద్యాల ఒక మంచి రిపోర్టర్ ని కోల్పోయింది...
### బొజ్జా దశరథరామిరెడ్డి



**నంద్యాల ప్రతినిధి. జనవరి 06 . పల్లె వెలుగు** స్నేహశీలి, మృదుస్వభావి అయిన సీనియర్ జర్నలిస్టు రవి ఆకస్మిక మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. సామాజిక అంశాల పట్ల బాధ్యతగా వుండే రవి, తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను, ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు తన కలం ద్వారా దినపత్రికలో రిపోర్టింగ్ చేసే వాడని అన్నారు. నంద్యాల పట్టణం ఒక మంచి రిపోర్టర్ ని కోల్పోయిందని, రవి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, రవి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలుపుతున్నామని దశరథరామిరెడ్డి తెలిపారు.

# ప్రజలంతా డిపాజిట్ ఖతాల గురించి తెలుసుకోవాలి

## -కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ సుబోద్ బివాన్వే



**నంద్యాల ప్రతినిధి. జనవరి 06 . పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లా మున్సిపల్ ఆఫీసులోని మెప్మా కార్యాలయంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ సుబోద్ బి వాన్వే హాజరయ్యారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు వివిధ డిపాజిట్ ఖతాల గురించి తెలుసుకోవాలి అని ప్రతి ఒక్క పౌరుడు ఆర్థిక ప్రణాళిక మరియు బడ్జెట్ పై అవగాహన కలిగి ఉండి తప్పకుండా పాటించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమ%శీ% ను ఉద్దేశించి ఎపిజిబి బ్యాంకు సీనియర్ మేనేజర్ రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని డిజిటల్ పేమెంట్స్ ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి అని, మీ యొక్క ఓటీపీ పిన్ నెంబర్లు వ్యక్తిగత వివరాలు ఇతరులతో పంచుకోకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కూడా వ్యక్తిగత పొదుపు అనేది చాలా ముఖ్యం అని మరియు ప్రతి ఒక్క మహిళ యోజన కూడా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన జీవనజ్యోతి బీమా యోజన తప్పకుండా నమోదు చేసుకోవాలి అని చెప్పారు. ఈ వర్క్ షాప్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫార్మేషన్ అధ్వర్యములో, ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణ లో నిర్వహించ డమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెప్మా సి ఎం ఎం శ్రీమతి శోభా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పొదుపు అనేది చాలా అవసరమని పొదుపు చేయటం వల్లే ఈరోజు మహిళలందరూ కూడా ఆర్థికంగా బలోపేతం చెంది వివిధ రంగాలలో అభివ ృద్ధి చెందుతున్నారని దీనిని భవిష్యత్తు తరాలకు కూడా నేర్పించాలని చెప్పారు. అలాగే ఈ కార్యక్రమంలో ట్రైనర్ అశోక్ మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ,కేవైసీ, నామిని గురించి చెప్పడం జరిగింది. అదేవిధంగా రిసోర్స్ పర్సన్ నబీ రసూల్ మాట్లాడుతూ విద్యాలక్ష్మి , ఉద్గం పోర్టల్ గురించి తెలియజేయడం జరిగినది . ఈ కార్యక్రమం ఉద్దేశించి రిసోర్స్ పర్సన్ అనిల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తి కూడా పొదుపు పట్ల అవగాహన కలిగి ఉండాలని బడ్జెట్ ఏ విధంగా చేసుకోవాలని కూడా తెలియజేయడం జరిగినది. చివరిగా ప్రోగ్రాం కోఆర్డినేట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిపాజిట్ ఖాతాలతో కలిగేటువంటి అదనపు ప్రయోజనాల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెప్మా కార్యాలయ సిబ్బంది మరియు సి ఓ లు, ఆర్పీలు, ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగినది

# చాకరాజు వేముల గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టిన సర్పంచ్ పద్మిని



**దొర్నిపాడు జనవరి 6పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని చాకరాజు వేముల గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ జి ,పద్మిని గ్రామ అభివ ృద్ధి ద్యేయంగా భావించి అభివ ృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు గత వైసీపీ ప్రభుత్వంలోసిసి రోడ్లు స్మశానం ,సంత మార్కెట్ గుంతల మయంగా ఉండడంతో మట్టి పనులను చేయించినట్లు సర్పంచి తెలిపారు ఈ సందఠరేగా ఆమెమాట్లాడుతూ కొందరి అధికారుల సహకారం లేకపోవడంతో అభివ ృద్ధి పనులు కుంటుపడ్డాయి అన్నారు, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల వ్యవధిలో నే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో గ్రామంలో తాగునీటి సౌకర్యార్థం బీసీ కాలనీ నుండి ఎస్సీ కాలనీ వరకు 300 మీటర్ల తాగునీటి పైప్లైన్ సుమారు రెండు లక్షల రూపాయల పైన పంచాయతీ నిధులతో ఏర్పాటు చేశామన్నారు అదేవిధంగా డ్రైనేజీ పూడిక తీతపనులు ,ముస్లిం కాలనీలో రెండు డ్రైనేజీలు ఏర్పాట్లు ,బీసీ కాలనీలో ,అదేవిధంగా గోడౌన్ సమీపంలో గ్రావెల్ రోడ్లువేశామన్నారు రైతులకు చెందినపొలాల రస్తాకు మట్టి రోడ్ల ఏర్పాటుకు అదేవిధంగా మెయిన్ డ్రైనేజీ పనులకుప్రతిపాదన పంపినట్లు ఆమె తెలిపారు అధికారులు ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలు అందిస్తే గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తానన్నారు



# భవన నిర్మాణం కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలీ



## -పెండింగ్లో ఉన్న క్లైయిమ్లకు నిధులు విడుదల చేయాలి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 06 . పల్లె వెలుగు** ):కుటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు వి, ఏసురత్నం ఏ, నాగరాజు ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీ ,బాల వెంకట్ లు ప్రధాన కార్యదర్శి లు డిమాండ్ చేశారు. లినంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పై నాయకుల ఈసందఠరేగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులు గా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు సుదీఠ పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసి, కార్మికులకు సంక్షేమ పథకాలు అందకుండా 1214 మెమోను తీసుకురావడం బాధాకరమన్నారు. ప్రధానంగా నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో పెళ్ళికి, కాన్పుకు, అంగవైకల్యానికి, సహజ మరణం, ప్రమాద మరణం, అన్ రిజిస్టర్డు మరణాల అంత్యక్రియలకు సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహాయం అందేది, అయితే పై మోమో వల్ల 5 సం?లలో ఒక్క కార్మికునికీ న్యాయం జరగలేదన్నారు. రాష్ట్ర అభివ ృద్ధిలో కీలక భాగం నిర్మాణ రంగానిదే ఇలాంటి రంగానికి ప్రధాన వనరు అయిన ఇసుకను పేద, మధ్య తరగతి ప్రజలకు అందని ద్రాక్షలా ధరను పెంచడం, ముడి సరుకుల ధరల విషయంలో ప్రభుత్వ వైఫల్యం వల్ల నిర్మాణ రంగం కుదేలైంది. గడచిన 5 సం?లలో కార్మికులు అనేక కార్యక్రమాలు, పోరాటాలు నిర్వహించిన సందఠరేలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల ప్రధాన నాయకత్వం అనేక బహిరంగ సభలలో ఇసుకను ఉచితంగా ఇస్తాం, ముడిసరుకుల ధరలను నియంత్రిస్తామని, సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, సంక్షేమ పథకాలను కొనసాగించడమే కాకుండా గత 5 సం?ల పెండింగ్ క్లైయిమ్లకు నిదులు మంజూరు చేస్తామని, గత ప్రభుత్వం వెలౌరే బోర్డు నుండి పక్కదారి పట్టించిన రూ.1281 కోట్లను తిరిగి వెలౌరే బోర్డుకు చెల్లించి, నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపుతామని కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు, అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వానికి గౌఎం ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారికి రాష్ట్ర కార్మిక సంఘాల తరుపున విజ్ఞప్తులు, వినతులు చేసినా ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదన్నారు సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే ఎం డి గౌస్ డి లక్ష్మణ్ లో మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇసుక అమాలీల సమస్య వెంటనే పరిష్కరించాలని గత 20 సంవత్సరాలుగా ఇసుక అమాలీలుగా నంద్యాల పట్టణంలో దాదాపు 200 మంది కార్మికులు పనిచేస్తున్నారని వారికి అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న ఇసుక రీచ్ లో ఉపాధి పనులు కల్పించాలని వారు కోరారు న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్మికులను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని తెలిపారు ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు తిమ్మయ్య మున్నా క ృష? మహబూబ్ బాషా ఇంతియాజ్ రాము నాయకత్వం వహించారు ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.




# పి ఆర్ టి యు క్యాలెండర్ ఆవిష్కరణ



**పాములపాడు డిసెంబర్06 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా పాములపాడులో పి ఆర్ టి యు క్యాలెండర్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషతో కలిసి మండల విద్యాధికారి బాలాజీ నాయక్ ఆవిష్కరించారు, అందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందఠరేగా ఉద్యోగ ఉపాధ్యాయులకు వేతన సవరణ చేయాలని, అంతవరకు 30% ఐ ఆర్ మధ్యంతర భ ృతి చెల్లించాలని, పెండింగ్ డి ఎ లు విడుదల చేయాలని కోరారు. సంక్రాంతి సెలవుల్లో 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న 100 రోజుల కార్యక్రమం సెలవుల్లో విరామం ఇవ్వాలని కోరారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్. మదన్ మోహన్ రెడ్డి, బి. హరినాథ్ బాబు ల అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, రాష్ట్ర నాయకులు దామరెకుల రవి, జిల్లా నాయకులు వెంకటసుబ్బయ్య, నాగమయ్య, నాగ శ్రీనివాసులు, మహిళా నాయకులు దాక్షాయిని బాయి,సాయిరాం, రాంప్రసాద్, ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెడ్ మాస్టరు గోపాల్ ఇతర ఉపాధ్యాయ బ ృందం పాల్గోన్నారు

# ప్రభుత్వ పెద్ద చెరువు సర్వే 135/1 సాగు ఎవరు చేస్తున్నారు వివరణ ఇవ్వండి

**ఆదోని. జనవరి 06 . పల్లె వెలుగు**

గౌరవనీయులైన కలెక్టర్ కి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పాండవగల్లు పెద్ద చెరువు సాధన కమిటీ కన్వీనర్ యం.తాహేర్ వలి మాట్లాడుతూ ఆదోని మండలం పాండవగల్లు గ్రామలో ఉన్న పెద్ద చెరువు సర్వే నంబర్ 135/1 ప్రస్తుతం ఎవరు సాగు చేస్తున్నారు వివరణ ఇవ్వవలసినదిగా కోరడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వర్గీకరణ ఇనాం పుంజి పని తెలపడం తెలపండి. ప్రభుత్వ పెద్ద చెరువును ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నది ఏ రైతు సాగు చేస్తున్నారో వివరణ ఇవ్వాల్సిందిగా కోరారు పూర్తి సమాచారం కొరకు దరఖాస్తు చేస్తున్నాము అన్నారు. ప్రభుత్వ పెద్ద చెరువును చట్టానికి విరుద్ధంగా సాగు చేస్తున్న రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకోన వలసినదిగా కోరుచున్నాము.

ప్రభుత్వ పెద్ద చెరువు ఎవరు బాగు చేస్తున్నారో ప్రభుత్వ రెవెన్యూ అధికారులు పరిశీలన చేయవలసినదిగా కోరుచున్నాము.



# నగరంలో ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేస్తే కఠినచర్యలు తీసుకుంటాం.

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీప్ బ్యూరో జనవరి 6పల్లె వెలుగు**

నగరంలో ఎక్కడైనా కూడళ్లు, పుట్ పాత్లు తదితర ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, బోర్డులను అడ్డదిడ్డంగా ఏర్పాటు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. నగరంలో ఫ్లెక్సీలు, బోర్డుల ఏర్పాటు, టి.డి.ఆర్. బాండ్ల పంపిణీపై టౌన్ ప్లానింగ్ అధికారులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జనన, మరణాలు, పండుగలకు, రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను, బోర్డులను నగరంలోని పలు కూడళ్లలో, ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. దీంతో వాహన చోదకులు, ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాబట్టి నగరంలో ఫ్లెక్సీలు, బోర్డులను, ఏర్పాటు చేయరాదని అన్నారు. అనుమతులు పొందిన హోర్డింగులపైన మాత్రమే



ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది నగరంలో పర్యవేక్షణ చేసి ఎక్కడైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వాటిని తొలగించి వారికి అపరాధ రుసుము విధించాలని అధికారులను ఆదేశించారు. టి.డి.ఆర్. బాండ్లు పంపిణీకి అన్ని దస్త్రాలను క్షుణ?ంగా పరిశీలించాలని అన్నారు. అన్ని సక్రమంగా ఉన్నవారికి బాండ్లు పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఆర్.డి. సంజీవ్ కుమరన్, సబ్ రిజిస్ట్రార్ నీరజ, డిసిపి మహపాత్ర, తుడ సీపీఓ దేవికుమారి, ఏసిపి బాలాజి, టిపిబిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మార్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అటవీశాఖ అధికారి శ్రీశుభమ్..

**ఏలూరు చీప్ బ్యూరో,జనవరి, 6: పల్లె వెలుగు** ఏలూరు జిల్లాకు జిల్లా అటవీశాఖ అధికారిగా శ్రీశుభమ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి శ్రీశుభమ్ కు అభినందనలు తెలిపారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు సబ్ డివిజన్ నుండి బదిలీపై ఏలూరు జిల్లా అటవీశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు.




# ఓటర్ల తుది జాబితా ప్రచురణ

## -డిఆర్ఓ రాము నాయక్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 06 . పల్లె వెలుగు** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం చేపట్టి తుది ఓటర్ల జాబితా విడుదల చేశామని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తెలిపారు. సోమవారం డిఆర్ఓ ఛాంబర్ లో తుది ఓటర్ల జాబితా పత్రలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సందఠరేగా డిఆర్ఓ రాము నాయక్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమ అనంతరం జిల్లాలో 13,92,036 మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలోని 1629 పోలింగ్ స్టేషన్ పరిధిలో పురుష ఓటర్లు 6,81,581మంది, మహిళా ఓటర్లు 7,10,193 మంది, ఇతరులు 262 మంది ఉన్నారన్నారు. అన్ని నియోజకవర్గాల పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈఆర్వోలు తుది ఓటర్ల జాబితాను విడుదల చేసి ప్రదర్శిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ తరపున నాగ శివ సాయి సందీప్, సిపిఎం తరపున పీ.నరసింహులు, కాంగ్రెస్ పార్టీ తరపున రియాజ్ భాష, టిడిపి తరపున శివరామిరెడ్డి ఎన్నికల విభాగపు సూపర్డెంట్ జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వలసలు నివారించేలా పనిచేయకపోతే సహించేది లేదు





**-పనులు కల్పించడంలో జాప్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవు**
**కూలీల సంఖ్య పెంచేలా పనిచేయాలి**
**-ఆత్మకూరు ఏపీడీ అన్వరాబేగం, ఎంపీడీఓ మేరి**

**కొత్తపల్లి:జనవరి 06పల్లె వెలుగు** మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఉపాధికూలీలు వలసలు వెల్లకుండా నివారించేలా ఉపాధిహామీ సిబ్బంది. అధికారులు పనిచేయకపోతే సహించేది లేదని ఆత్మకూరు ఏపీడీ అన్వరాబేగం, ఎంపీడీఓ మేరి లు హెచ్చరించారు. సోమవారం స్థానిక జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సిబ్బందితో సమీక్షాసమావేశాన్ని ఏపీఓ హరిక ృష? అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందరరేగా ఏపీడీ, ఎంపీడీఓలు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుంచి వలసలు నివారించేలా ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేయకపోతే శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అధికారులు కూడా గ్రామాలకు వెల్లి కూలీలకు అవగాహన కల్పించి వలసలు వెల్లకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఏ ఒక్కరు కూడా పనులు కల్పించడంలో జాప్యం వహిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కూలీల సంఖ్యకూడా పెంచే బాధ్యత ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ తీసుకోవాలని తెలిపారు.

ఏగ్రామం నుంచి ఏకూలీ పనిలేదని వలసవెల్లకుండా చేయాలని సూచించారు. పనులు కల్పించలేమనే వారు స్వఛరేదంగా తప్పుకోవాలని హెచ్చరించారు. ఇచ్చిన టార్గెట్లను ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ అధిగమించాలని అన్నారు.. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ రాజునాయక్, టెన్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## హిందూ సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదములు..



**ఆళ్లగడ్డ ప్రతినిధిజనవరి 6,పల్లె వెలుగు** ఆళ్లగడ్డ విశ్వరూప నగర్ శ్రీ శ్రీ శ్రీ కాళికామాత దేవాలయం నందు హిందూ సంఘాల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కె రామాచారి విశ్వకర్మ మాట్లాడుతూ , విశ్వహిందూ పరిషత్ పిలుపుమేరకు విజయవాడ గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి నందు ఆదివారం జరిగిన హైందవ శంఖారావం కార్యక్రమానికి ఆళ్లగడ్డ నుంచి తరలివచ్చిన హిందూ బంధువులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని, హిందువులఐక్యత కొరకు హైందవ శంఖారావం జరగడం చాలా శుభ పరిణామం అని ఈ సభ హిందువుల ఐక్యతకు తొలిమెట్టని ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీ కాళికామాతదేవాలయంకమిటీ సభ్యులువిజయకుమార్ఆచారి,

బద్రయ్య ఆచారి, ప ృధ్వీ ఆచారి,హిందూ సంఘాల ప్రతినిధులు రామక ృష?,అల్వాల చరణ్.

పలుకూరు సురేష్ కోటసత్య,గ్యాస్ పుల్లయ్య,నాగరాజుజగదీష్ తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలో జల శక్తి అభియాన్ కింద సంరక్షణ ప్రాజెక్టును పూర్తికి ప్రత్యేక శ్రద్ధ





**కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 6 పల్లె వెలుగు**

లిపశ్చిమగోదావరి జిల్లాలో జలశక్తి అభియాన్ కింద చేపట్టిన జల సంరక్షణ ప్రాజెక్ట్ లు పూర్తికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో జల శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి మరియు అగ్రికల్చర్, ఫార్మర్స్ వెలొరే డైరెక్టర్ డాక్టర్ జితేంద్ర సింగ్ సమావేశమై జిల్లాలో జలశక్తి అభియాన్ కార్యక్రమం కింద చేపట్టిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జల్ శక్తి అభియాన్ క్యాచ్ ద రెయిన్ – 2024 “నారీ శక్తి సే జల్ శక్తి” అనే థీమ్‌తో నీటి సంరక్షణ రంగంలో మహిళలు పోషించే కీలక పాత్రను నొక్కిచెప్పడం ద్వారా అమలు చేయడం జరుగుతుంది. గతంలో జిల్లాలో చేపట్టిన జల శక్తి అభియాన్ పనులను సెంట్రల్ టీం వర్షాకాలం ముందు పరిశీలించడం జరిగింది. ఇప్పుడు మరల వర్షాకాలం సీజన్ అనంతరం జల శక్తి అభియాన్ పనుల పురోగతిపై క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సెంట్రల్ టీం డిసెంబర్ 6 నుండి 8వ తేదీ వరకు జిల్లాలో ఆకువీడు, ఉండి మండలాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించడం జరుగుతుంది. జె ఎస్ ఏ సెంట్రల్ నోడల్ అధికారితో పాటు సైంటిస్ట్ మౌనిక కూడా జిల్లాకు రావడం జరిగింది. తొలుత ఈ సమావేశంలో జిల్లాలో చేపట్టిన జల శక్తి అభియాన్ పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జే ఎస్ ఏ జిల్లా నోడల్ అధికారి మరియు డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు వివరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో జల శక్తి అభియాన్ పనుల అమలు పర్యవేక్షణకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో కమిటీలను వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులందరూ టీం వర్క్ తో పనిచేయడం జరుగుచున్నదని ఈ సందరరేగా తెలిపారు. సెంట్రల్ టీం నెక్స్ట్ విజిట్ నాటికి నూరు శాతం పనుల పురోగతికి క ృషి చేస్తామన్నారు. జిల్లాలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద వాటర్ కన్వర్ కన్వర్జేషన్, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ను సుమారు రూ.928 లక్షల విలువ కలిగిన 8,580 పనులను చేపట్టడం జరిగిందన్నారు. వీటిలో ఇరిగేషన్ చానల్స్, రింగ్ ట్రెంచెస్, క్యాటిల్, ఇతర నీటి ట్యాంకులు, ఫాం పాండ్స్, ఎమ్ఐ ట్యాంక్స్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ఉన్నాయని తెలిపారు. అలాగే జల జీవన్ మిషన్ కింద 998 పనులను సుమారు రూ.23,304 లక్షల వ్యయంతో చేపట్టడం జరిగిందని, ఇప్పటివరకు 554 పనులను పూర్తి చేయడం ద్వారా సుమారు రూ.8,388 లక్షలను ఖర్చు చేయడం జరిగింది అన్నారు. 444 పనులు వివిధ దశలో ఉన్నాయన్నారు. హర్ గర్ జల్ పథకం కింద జిల్లాలోని 294 గ్రామాల్లోని 402 గ్రామపంచాయతీలో 29 పనులను చేపట్టి 21 పనులను పూర్తి చేయడం జరిగిందని ఇంకా 8 పనులను పూర్తి చేయాల్సి ఉందన్నారు.

జల శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి మరియు అగ్రికల్చర్, ఫార్మర్స్ వెలొరే డైరెక్టర్ డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ జిల్లాలో జలశక్తి అభియాన్ కింద చేపట్టిన పనుల పురోగతి బాగుందని, అధికారులు టీం వర్క్ తో పని చేస్తున్నారని అభినందించారు. ఇదే సూర్తితో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

ఈరోజు జె ఎస్ ఏ సెంట్రల్ నోడల్ అధికారి బ ృందం, జె ఎస్ ఏ జిల్లా నోడల్ అధికారులు, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఆకివీడు మండలంలోని చిన్న కాపవరం, పెద్ద కాపవరం గ్రామాలలో పర్యటించి మొక్కలు నాటిన పనులను, అమరిట్ సరోవర్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి జరుగుచున్న పనులపట్ల సంత ృప్తిని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జెఎస్ఏ సైంటిస్ట్ మౌనిక, జె ఎస్ ఏ జిల్లా నోడల్ అధికారులు మరియు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి నాగేశ్వరరావు, జె ఎస్ ఏ జిల్లా కమిటీ సభ్యులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి , జిల్లా స్థాయి కమిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కోడి పందెములు నిర్వహించుట – పాల్గొనుట చట్టరీత్యా నేరం.

## జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్



**కడప చీఫ్ బ్యూరో జనవరి,6 పల్లె వెలుగు** కోడి పందెములు నిర్వహించుట – పాల్గొనుట చట్టరీత్యా నేరం అని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు.

సోమవారం స్థానిక కార్యాలయంలోని సభా భవనంలో ప్రజా వినుతుల పరిష్కార వేదిక నందు కోడి పందెములు నిర్వహించుట – పాల్గొనుట చట్టరీత్యా నేరం అనే గోడపత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఆవిష్కరించారు.

ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ కోడి పందెములు నిర్వహించుట – పాల్గొనుట చట్టరీత్యా నేరం మని జీవ జంతు సంరక్షణ చట్టం సెక్షన్ 34/1960 మరియు సెక్షన్ 10/1974 ప్రకారం కోడి పందెములు నిర్వహించుట చట్టరీత్యా నేరం అన్నారు. అందులో పాల్గొన్నవారు గాని, ప్రోత్సహించిన వారు గాని ఏ స్థలములో నిర్వహిస్తారో వారికి కూడా వర్తిస్తుందన్నారు. కోడి పందెములు నిర్వహించినచో 144 సి ఆర్ పి సి ప్రకారం శిక్షార్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ శారదమ్మ, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్తు సీఈవో ఓబులమ్మ, సంవర్ధక శాఖ అధికారులు వెంకట రమణయ్య, లీలా స్వర? తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం






**నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 19 అర్జీలు**

**కర్నూలు పల్లె వెలుగు**

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 19 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి తగిన చర్యలు త్వరితగతిన తీసుకుంటామని అర్జీదారులకు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష?, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రజారోగ్యధికారి డా. కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు

**వచ్చిన అర్జీల్లో కొన్ని..**

1. నగరపాలకలో పనిచేస్తూ మ ృతి చెందిన తమ తల్లిదండ్రుల స్థానంలో కారుణ్య నియామకం కింద తనకు ఉద్యోగవకాశం కల్పించాలని చింతలమునినగర్‌కు చెందిన టి.వెంకట కుమార్ అభ్యర్థించారు.

2. తమ కాలనీలో మురుగు కాలువలు నిర్మించాలని క్రిష్ట నగర్ కేడీసీసీ బ్యాంకు ఎటిఎం పక్కనున్న లైను వాసులు, బిటిఆర్ నగర్ నివాసులు ఎంవీ పార్థసారథి, బి.రాధక్రిష?, ఆర్.నర్సయ్య, టి.రమణ అర్జీలు సమర్పించారు.

3. మారుతి నగర్ పార్కును అభివ ృద్ధి చేయాలని, నడకబాట, బెంచీలు నిర్మించాలని స్థానికులు చాంద్ హుస్సేన్, ఇసాక్ అభ్యర్థించారు.

4. టిడ్కో గ ృహానికి అనర్హులు కాబడినందున తాము చెల్లించిన డిడి నగదును వెనక్కి ఇవ్వాలని టి.విజయమ్మ, జి.యలమ్మ, ఎన్.దానమ్మ కోరారు.

5. ముజఫర్ నగర్ నండూరి ప్రసాదరావు మెమోరియల్ కమ్యూనిటీ హాల్‌లో ఉన్న సచివాలయాలను మరో చోటికి తరలించి, దానిని ప్రజలు ఉపయోగించుకునేందుకు తిరిగి ఇవ్వాలని కమ్యూనిటీ హాల్ నిర్వాహకులు సుధాకరప్ప, రాధాక్రిష?, మోహన్ బాబు తదితరులు కోరారు.

# హెల్త్ పెన్షన్స్ తనిఖీ చేసిన డాక్టర్ల బృందం



**దొర్నిపాడు జనవరి 6 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాలలో మూత్రపిండ వ్యాధిగ్రస్తులు అదే విధంగా పక్షవాత మంచానికి పరిమితమైన 15 మందికి చెందిన హెల్త్ పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులను సోమవారం డాక్టర్ బ ృందం తనిఖీ చేసినట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు సందరరేగా ఆమె మాట్లాడుతూ పెనుగొండకు చెందిన ఆర్థోపెడిక్ వైద్యుడు కే మోహన్ నాయక్, అనంతపురానికి చెందిన ప్రభుత్వ డాక్టర్ రాజశేఖర్ లు హెల్త్ పింఛన్దారులను తనిఖీ చేసినట్లు ఆమె తెలిపారు మండలంలో 15 మంది హెల్త్ పింఛన్లు పొందుతున్నారన్నారు వీరందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి తనిఖీ చేసేట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు

పల్లె వెలుగు

మంగళవారం 07-01-2025

## నూతన అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ టి. శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసిన సమగ్ర శిక్షణ కర్నూల్ జిల్లా జేఏసీ కమిటీ



**కర్నూలు పల్లె వెలుగు** ..నూతన అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ టి. శ్రీనివాసులు నీ , సమగ్ర శిక్ష కర్నూలు జిల్లా జేఏసీ కమిటీ మర్యాదపూర్వకంగా జేఏసీ కమిటీ కలవడం జరిగింది. మరియు కర్నూలు జిల్లాకు సమగ్ర శిక్ష ఉద్యోగులైన మేము మొదటి స్థానంలో తీసుకురావడానికి నిరంతరం క ృషి చేస్తాము . మాకు ప్రతి నెల ఒకటో తారీకు జీతాలు వచ్చేటట్టు తమరు చేయాలని కోరడం జరిగింది. %ూరాజ% సార్ , మీరు చిరుద్యోగులు మీ కష్టాలలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. హామి ఇచ్చిన ఏపీసి కి జేఏసీ తరపున అభినందనలు తెలియజేశారు. పాల్గొన్నవారు జిల్లా జేఏసీ గౌరవ అధ్యక్షులు నాగేశ్వర్ రావు , జిల్లా జేఏసీ చైర్మన్ మరియు రాష్ట్ర జేఏసీ సెక్రటరీ ఎం. చంద్రశేఖర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగన్న గౌడ్, రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ మహమ్మద్ రఫీ, జిల్లా జేఏసీ ఆర్గనైజింగ్ డైరెక్టర్ మధుమోహన్, జిల్లా జేఏసీ కమిటీ సభ్యులు సుబ్బరాయుడు సార్, ఖాన్ సార్, గోకారి , నీలకంఠం స్వామి, పెద్ద రమేష్, సుభాన్ సారు, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 8వ తేదీ లోపు వర్చువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ పనులను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు**......జనవరి 8వ తేదీ లోపు వర్చువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా డిఈఓ ను ఆదేశించారు.. సోమవారం స్థానిక సుంకేసుల రోడ్డు లో ఉన్నటువంటి మున్సిపల్ కౌన్సిల్ హాల్ పైన వర్చువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు కొరకు జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 9వ తేదిన రాష్ట్ర విద్యా, ఐటి శాఖా మంత్రి వర్యులు వర్చువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రారంభించనున్నారన్నారు.. వర్చువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు కి సంబంధించి పెండింగ్ లో పార్టిషన్, సీలింగ్, ఇంటర్నెట్ సదుపాయం, కంప్యూటర్ ల ఏర్పాటు తదితర పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి, ఆర్ అండ్ బి ఎస్ఈ లను ఆదేశించారు.. అదే విధంగా పాఠశాలల్లో వీడియో కానారేన్స్ ద్వారా విద్యార్థులకు బోధనకు వీలుగా ఇంటర్నెట్ కనెక్షన్, స్పీడ్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా విద్యా శాఖ అధికారి పాల్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

## చేనేత ఉత్పత్తుల కొనుగోలు ద్వారా చేనేత రంగాన్ని ప్రోత్సహించండి



### ఎమ్మిగనూరు చేనేత కోపరేటివ్ సొసైటీ సంచార వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు** .....చేనేత ఉత్పత్తుల కొనుగోలు ద్వారా చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు.సోమవారం సునయన ఆడిటోరియం వద్ద చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు చేనేత కోపరేటివ్ సొసైటీ కి సంబంధించి చేనేత వస్త్రాలు కలిగిన సంచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. వాహనంలో ఉన్న పట్టు చీరలు, ఇతర చేనేత ఉత్పత్తులను కలెక్టర్ తిలకించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత రంగాన్ని ప్రోత్సహించడం లో భాగంగా చేనేత ఉత్పత్తులను విక్రయించే సంచార వాహనాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.. అధికారులు, ప్రజలు చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..ఈ సంచార వాహనం చేనేత వస్త్రాలను విక్రయిస్తూ పలు ప్రాంతాల్లో పర్యటించనుందని కలెక్టర్ తెలిపారు.. చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు సంచార వాహనాన్ని సునయన ఆడిటోరియం వద్ద కొద్దిసేపు ఉంచడం జరిగిందన్నారు..కలెక్టర్ అందించిన స్ఫూర్తితో మూడు గంటల్లో %=౦%. 41, 236/- చేనేత ఉత్పత్తుల్ని విక్రయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజా రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు..



## సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 6, పల్లె వెలుగు** సీఎం సహాయక నిధి కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సీఎం నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేశారు. మంజూరైన 5,15000 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు సోమవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అందజేశారు. సిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి కి 63,000 వేలు, ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన మిద్ద నడిపి హుస్సేన్ కి 2,03,000 వేలు, అమరావతి విజయ కుమారి కి 80,000 వేలు, రుద్రవరం మండలం ముత్తులూరు గ్రామానికి చెందిన సంఘ పుల్లయ్య కి 1,39,000 వేలు, చాగలమర్రి పట్టణానికి చెందిన నీరుకట్టు నసీరా కు 30,000 వేలు చెక్కులను అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబాలందరూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, సీఎం నారా చంద్రబాబునాయుడు లకు క ృతజ్ఞతలు తెలియజేశారు.

## పకృతి వ్యవసాయం ఆరోగ్యకరం



**జూపాడుబంగ్లా జనవరి 6 పల్లె వెలుగు** పక ృతి వ్యవసాయం ఆరోగ్యకరమని ఎంపీడీవో డి. గోపిక ృష? పేర్కొన్నారు. రైతు ఉత్పదార్ల సంఘం ఎఫ్ పి ఓ ఎస్ కరుణాకర్ ఆధ్వర్యంలో ప్రక ృతి వ్యవసాయ యూనిట్ అయ్య స్వామి తో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో పక ృతి వ్యవసాయ కూరగాయల ఉత్పత్తులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ ,ఎంపీడీవో బి గోపిక ృష?, పంచాయతీరాజ్ ఏఈ బషీర్ మాట్లాడుతూ పక ృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలు తినడం ద్వారా ఆరోగ్యం బాగుంటుందని ఎటువంటి జబ్బులు రావని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ పద్ధతిని పాటించి మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవాలని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా పక ృతి వ్యవసాయం చేస్తున్నామని ప్రతి ఒక్కరి పొలాల నుంచి కూరగాయలు పంపిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో పక ృతి వ్యవసాయ ఉత్పత్తులు రావడం వాటికి మంచి గిరాయి కూడా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఐ సి ఆర్ పి లు ఎస్. పార్వతి, రాధిక, వెంకట శేషమ్మ, జయమ్మ, పాల్గొన్నారు.




## బీసీ కార్పొరేషన్ ద్వారా బిసిలు, ఈబీసీ లకు స్వయం ఉపాధి పథకాల యూనిట్ల మంజూరుకు జనవరి 8 నుండి 16 వ తేది వరకు ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ




### యూనిట్ ల ఏర్పాటుకు బ్యాంకర్లు గడువు లోపు రుణాలు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** ..బీసీ కార్పొరేషన్ ద్వారా బిసిలు, ఈబీసీలకి స్వయం ఉపాధి పథకాల యూనిట్ల మంజూరుకు జనవరి 8 నుండి 16 వ తేది వరకు ఓబిఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులకు యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు..

సోమవారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్ లో బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకాల యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి రుణాల మంజూరు పై చర్చించేందుకు స్పెషల్ డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు... ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిసి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి జిల్లాలో అర్హులైన బీసీ లబ్ధిదారులకు 1673 యూనిట్లు, ఆర్థికంగా వెనుకబడిన కులాలకు 171 యూనిట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు... ఈ యూనిట్ల ఏర్పాటుకు బీసీ కార్పొరేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ, 50 శాతం బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాల్సి ఉందన్నారు.. ఇందుకు సంబంధించి బ్యాంకుల వారీగా లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందన్నారు...మండల స్థాయి సెలక్షన్ కమిటీ అర్హత కలిగిన లబ్ధిదారులకు ఎంపిక చేస్తుందని, ఆ మేరకు బ్యాంకర్లు నిర్దేశించిన గడువు లోపు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. దరఖాస్తులు రిజెక్ట్ కాకుండా ముందుగానే దరఖాస్తు చేసుకునే విధానం, దరఖాస్తు తో పాటు సమర్పించాల్సి న పత్రాలు తదితర అంశాలపై క్షేత్ర స్థాయిలో తెలిసే విధంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. మండలాల్లో, గ్రామాల్లో ఉన్న ప్రజలకు కూడా తెలియచేసే విధంగా పత్రికా ప్రకటనలు జారీ చేయాలని, ఈ అంశం పై బ్యాంకర్ లతో, ఎంపిడిఓ లతో రేపు టెలి కానారేన్స్ నిర్వహించి గైడ్ లైన్స్ గురించి వివరించాలని కలెక్టర్ ఎల్డిఎమ్, బిసి కార్పొరేషన్ ఈడి ని ఆదేశించారు.. ఎస్సీ, కాపు కార్పొరేషన్ కి సంబంధించిన గైడ్లైన్స్ కూడా ప్రభుత్వం నుండి త్వరలోనే రానున్నాయని, గైడ్లైన్స్ రాగానే అందుకు సంబంధించి కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు...

సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఎల్డిఎం రామచంద్రారావు, బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



## డంప్‌యార్డులో లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు

**కర్నూలు పల్లె వెలుగు .** ఈ నెల 8న గార్గేపురం డంప్‌యార్డులోని నగరపాలక కుక్కల సంతాన నియంత్రణ కేంద్రాన్ని, భారత జంతు సంక్షేమ బోర్డు సభ్యులు పరిశీలించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించి, ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం గార్గేపురం డంప్‌యార్డులోని కుక్కల సంతాన నియంత్రణ కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో కుక్కల బెడద నివారణకు వీధి కుక్కల సంతాన నియంత్రణ ఆపరేషన్ చేసే ప్రక్రియను పునః ప్రారంభించేందుకు భారత జంతు సంక్షేమ బోర్డుకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వారి బృందం ఈనెల 8న వీధి కుక్కల సంతాన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలిస్తుందని కమిషనర్ వెల్లడించారు. అనుమతులు వచ్చాక వీధి కుక్కలకు ఆపరేషన్లను ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈలు గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ కాలనీ నివాసతుల స్థలాలకు భద్రత

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. జనవరి 06 పల్లె వెలుగు ):హౌసింగ్ బోర్డ్ కాలనీలోని నివాసితుల స్థలాల భద్రతకు భరోసా కల్పిస్తూ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉత్తర్వుల ప్రతులను పంపిణీ చేశారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ లో భాగంగా నంద్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నివాసుల స్థలాల భద్రత ఉత్తర్వుల ప్రతులను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందదరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ హౌసింగ్ బోర్డులోని సర్వే నంబర్లు 2317, 2319, 2320, 2315, 2313 లలోని 49.40 ఎకరాలలోని 537 ప్లాట్ కు సంబంధించిన ప్లాట్లకు హౌసింగ్ బోర్డ్ నంబర్లు వేసుకొని భూ ఆక్రమణదారులు విక్రయాలు జరిపారన్నారు. ఇందుకు సంబంధించి వార్తాపత్రికలలో ప్రతికూల వార్తలు రావడంతో హౌసింగ్ బోర్డు కాలనీలోని సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో ఉంచారన్నారు. వీటన్నింటిని సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, మండల తాసిల్దార్ నుండి రికార్డులు తెప్పించుకొని సమగ్ర విచారణ జరిపి కలెక్టరేట్లోని సెక్షన్ సూపర్డెంట్, సిబ్బంది, జాయింట్ కలెక్టర్ ప్రతిపాదనల మేరకు సంబంధిత కాలనీవాసులకు నిషేధిత జాబితా నుండి తొలగిస్తూ తదుపరి రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించుకునేందుకు ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.




# నర్స్ క్వాటర్స్ పార్క్ అందాలు చూడతరమా?





...కరెంట్ వైర్లకు తగులుతున్న చెట్టు కొమ్మలు.

...పార్క్ లో శుభ్రం చేయాలంటున్న కాలని వాసులు.

నంద్యాల ప్రతినిధి. జనవరి 06 పల్లె వెలుగు ):సామాన్య,మధ్యతరగతి ప్రజలు ఆహ్లాదం,వాకింగ్ కు పార్కులకు వెళ్ళడం ఆనవాయితీగా మారింది.ఉదయం నుంచి పని వత్తిళ్లు తగ్గించుకోవడానికి పార్కులకు వెళ్లి పచ్చదనం ను ఆస్వాదిస్తూ ,వాకింగ్ చేస్తున్నారు.నంద్యాలలో పర్కులు ఒకటొకటిగా సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.కొట్లాదిరుపాటలు వెచ్చించి పార్కులకు అభివ ృద్ధి చెందుతున్నారు.పార్కుల్లో పచ్చదనంతో పాటు వాకింగ్ ట్రాక్,వ్యాయామ పరికరాలు ఉండడంతో అన్ని వర్గాలు పార్కులకు వెళుతున్నారు.ఉదయం,సాయంత్రం వేళల్లో అభివ ృద్ధి చెందిన పార్కులకు కిట,కిట లాడుతున్నాయి.అన్ని పార్కులకు అభివ ృద్ధి చెందుతున్న నర్స్ క్వాటర్స్ లో నీ పార్క్ అందాలు చూడతరమా అనిపిస్తుంది.పార్కుల్లో చుట్టూ పక్కల వారు వేస్తున్న చెత్తా చెదారం తో నిండి పోతుంది.పెద్దలు,పిల్లలు పార్క్ లోకి అడుగుపేట్టలంటే భయపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి.మరో వైపు ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లకు తగులుతుండడంతో చిన్న పాటి గాలి వచ్చినా మంటలు వస్తున్నాయని ఆ ప్రాంత వాసులు పేర్కొంటున్నారు.పార్క్ ప్రహరీ గోడ సైతం ఎత్తు లేకపోవడంతో కుక్కలు,పందులు, మూగజీవాలు అధికం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.చెత్తా చెదారం తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది అని చెప్పుకొస్తున్నారు.విద్యుత్ శాఖ,మున్సిపల్ శాఖ అధికారులు ఒక్కసారి నర్స్ క్వాటర్స్ ను సందర్శించి పార్కుకు అన్ని హంగులు కల్పించి,విద్యుత్ వైర్లు చెట్టు కొమ్మలకు తగలకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.పార్క్ లో కనీసం శానిటేషన్ సిబ్బందితో శుభ్రం చేయించాలని కోరుతున్నారు.



# 6 వ తేదీ వచ్చిన ఉపాధ్యాయులకు జీతాలందక ఆందోళనలో ఉద్యోగులు

## -ఉద్యోగుల సంక్షేమం విస్మరిస్తారా సిపిఐ

నంద్యాల ప్రతినిధి. జనవరి 06 .పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయం నందు సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రతినెల జీతాల కొరకు కూడా ఆందోళన చేసి ఉద్యమాలు చేసి అలసి పోయారు.కసితో గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఈ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు తప్పకుండా ప్రతి నెల ఒకటో తేదీ జీతాలు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరవ తేదీ వచ్చిన ఉద్యోగులకు జీతాలు చెల్లించలేకపోయారంటే ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారా,కేవలం సంక్షేమ పథకాలపైనే ధ్యాస ఎక్కువగా ఉంచుకుంటున్నారా అలా అనుకుంటే గత ప్రభుత్వం సంక్షేమ పథకాల పేర్లతో లక్షల రూపాయలు ఉద్యోగుల సొమ్ము పంచింది. అయినా ఆ ప్రభుత్వానికి ఉద్యోగులు గుణపాఠం చెప్పిన విషయం ఈ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. ఏది ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా మాత్రమే మళ్ళీ అధికారంలోనికి వస్తాము అనే భ్రమలు ఉంటే జగన్ ను చూసి అయినా సరే తన పంతాను మార్చుకొని ఉద్యోగులకు రావలసినటువంటి అన్ని సదుపాయాలు సకాలంలో సమకూర్చకపోతే ఉద్యోగుల పక్షాన రోడ్లపై ఉద్యమాలకు సిపిఐ సిద్ధంగా ఉంటుందని ఉద్యోగుల సంక్షేమం కూడా సిపిఐ పార్టీ బాధ్యత అని గుర్తు చేశారు.



# వడ్డే ఓబనను కూటమి ప్రభుత్వం గుర్తించాలని



## -ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్

నంద్యాల ప్రతినిధి. జనవరి 06 .పల్లె వెలుగు ):నంద్యాల వడ్డే ఓబన్నను కూటమి ప్రభుత్వం గుర్తించి జీవోను త్వరగా విడుదల చేయాలని ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ ఒక ప్రకటనలో కోరారు .ఈ సందదరేగా నంద్యాలలోని సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో చెల్లా వెంకటేష్ విలేకరులతో మాట్లాడుతూ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దళాలతో ఓబన్న విరోచిత పోరాటం కంపెనీ బలగాలతో విరోచితముగా పోరాడిన వడ్డెర జాతికి చెందిన వడ్డే ఓబన్న 218 వ జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు బ్రిటిష్ పరిపాలనలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయద పోరాటంలో సైన్యాధ్యక్షునిగా వడ్డె ఓబన్న పాత్రను పోషించారని తెలిపారు .దట్టమైన అడవిలోనూ సైతం సంచార జాతి తెగల అయిన టువంటి ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసి అడవుల్లో సైతం బ్రిటిష్ వారిపై విరోచత పోరాటం చేశారని తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు ఆనాడు ప్రాణాలకు తెగించి దేశం కోసం పోరాటం చేసిన ఓబన్న జీవితాన్ని అందరం కూడా ఆదర్శంగా తీసుకుంటున్నామని ఇప్పటికీ ఆనాడు చేసిన పోరాటాలు గుర్తుండి పోయేలా బ్రిటిష్ నరకం సత్యాన్ని ఎదిరించిన మొదటి స్వాత తెల్ల దొరల అక్రమ పన్నులను వసూళ్లపై తిరుగుబాటు పోరాటం చేసిన వడ్డే ఓబన్న అని అన్నారు బ్రిటిష్ వారికి పన్నులు కట్టకూడదని తిరుగుబాటు చేసి తెల్ల దొరల గుండెల్లో దడ పుట్టించిన వీరుడు అన్నారు చిన్ననాటి బాలమిత్రుడు నమ్మిన ప్రాణ స్నేహితుడు మాట ఇచ్చి మరణం పొందే వరకు వెంట నడిచిన వ్యక్తి బ్రిటిష్ వారికి ముప్పు తిప్పలు పెట్టి వీరమరణం పొందిన గొప్ప బాహుబలి అన్నారు వడ్డెర జాతి ప్రజలు ఎంతో గొప్పగా చెప్పుకునే వడ్డే ఓబన్న జయంతిని జనవరి 11వ తేదీ కల్లా కూటమి ప్రభుత్వం త్వరలో జీవోను విడుదల చేయాలని అన్నారు రాష్ట్ర మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఓబన్న జయంతిని అధికారి రూముగా నిర్వహించేందుకు తగిన ఆదేశాలు అధికార యంత్రాంగానికి ఇవ్వాలని రాష్ట్ర వడ్డెర్ల 40 లక్షల వడ్డరులు వెయిట్ చేస్తున్నారని అన్నారు

## విలేఖరి రవి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

నంద్యాల ప్రతినిధి. జనవరి 06 .పల్లె వెలుగు ):నంద్యాల ఈనాడు మాజీ విలేఖరి రవి ఆకస్మిక మ ృతి చెందడంతో వారి పార్థివ దేహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది .విలేఖరి రవి ఆకస్మిక మరణం తీరని లోటని. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణి? ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గిరి , క ృపాకర్ , జోసఫ్ , జార్జ్ , భాస్కర్ పాల్గొన్నారు.



## అందుబాటులో రసాయన రహిత ఆహార ఉత్పత్తులు...



వెలుగోడు జనవరి 06 పల్లె వెలుగు : వెలుగోడు మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను పరిశీలించిన ఏవో పవన్ కుమార్ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి. వారు మాట్లాడుతూ వెలుగోడు మండలంలోని గుంతకందాల వేల్పనూరు గ్రామ రైతులు మరియు ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది పెద్ద శివన్న శీలం వెంకటేశ్వర్లు తదితరులు ప్రక ృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన కూరగాయలు ఆహార ఉత్పత్తులు వినియోగానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీరెకాలిక ఆరోగ్యం సమస్యను తగ్గించి, ఆరోగ్యం పెంపొందించు కోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ఈఓఆర్టి మురారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కోమల వినోలియా,ఎంఈఓ నాగ బ్రహ్మయ్య, ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది నజీర్ శ్రీనివాసులు క ృష?స్వామి శివమ్మ రామయ్య తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు : డీఎస్పీ రవికుమార్



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 6 పల్లె వెలుగు ఆళ్ళగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిదిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు తప్పవని ఆళ్ళగడ్డ డీఎస్పీ కె. రవి కుమార్ హెచ్చరించారు. మందుబాబులు బహిరంగంగా పలు చోట్ల మద్యం సేవిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు డ్రోన్ కెమెరాల సాయంతో తమ టీం లతో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తెలిస్తే తమకు తెలపవచ్చునని పేర్కొన్నారు.

## బ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్




ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి6 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్) కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి పాల్గొన్నారు. ఈ సందదరేగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. పలువురు లబ్ధిదారులు భూ సమస్యలు ఆన్లైన్ సమస్యలపై అర్జీలను సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గనియా రాజకుమారి నిర్వహించిన వీ.సీ లో పాల్గొన్నారు

## జాబ్ మేళాలో 136 మంది నిరుద్యోగుల ఎంపిక

ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 6 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని కే.వీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాలో 136 మంది నిరుద్యోగులు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 400 మంది నిరుద్యోగులు సెలక్షన్స్ కు హాజరు కావడం జరిగిందన్నారు. ఎంపికైన వారికి జాబ్ ఆఫర్ లెటర్ లను కంపెనీ ప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, యాక్సిస్ బ్యాంకు ప్రతినిధులు పవన్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# బనగానపల్లెలో 2 నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..





బనగానపల్లెలో ప్రయాణీకుల రద్దీని ద ృష్టిలో పెట్టుకుని రెండు నూతన ఏపీ ఎస్ ఆర్టీసీ బస్సు సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. నేడు బనగానపల్లె బస్టాండ్ ఆవరణలో 2 నూతన బస్సు సర్వీసులను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.. అనంతరం నూతన ఆర్టీసీ బస్సులను మంత్రి పరిశీలించడం జరిగింది.

ఈ రెండు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసుల్లో ఒకటి సూపర్ లగ్జరీ బస్సు కాగా, రెండోది ఎక్స్ ప్రెస్ సర్వీస్ అని మంత్రి తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా బనగానపల్లె నుంచి నిత్యం హైదరాబాద్ వెళ్లే ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో ఈ సూపర్ లగ్జరీ సర్వీసును హైదరాబాద్ %--% బనగానపల్లె మధ్య నడపనున్నామన్నారు. మరో ఎక్స్ ప్రెస్ సర్వీసును బనగానపల్లె %--% తిరుపతి మధ్య నడపాలని భావించగా, బనగానపల్లె నుంచి శ్రీశైలం క్షేత్రానికి వెళ్లే భక్తులు సంఖ్య ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో, బనగానపల్లె %--% శ్రీశైలం మధ్య ఎక్స్ ప్రెస్ సర్వీసు నడిపితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆర్టీసీ అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించడం జరిగింది.

ఈ సందరరేగా బస్టాండ్ ప్రాంతం మొత్తాన్ని మంత్రి చెక్ చేశారు.. బస్టాండ్ ఆవరణం అపరిశుభ్రంగా ఉండటం పట్ల అధికారులపై సీరియస్ అయ్యారు. బస్టాండ్ ఆవరణలోని టాయిలెట్లతో పాటుగా మొత్తంగా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అలాగే బస్టాండ్ లో కొత్త నిర్మాణాల గురించి ఆర్టీసీ అధికారులతో మంత్రి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు, సిబ్బంది, ప్రయాణీలు, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 50 కోట్లతో బనగానపల్లె బైపాస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..

### నేడు బనగానపల్లె పట్నంలో బైపాస్ నిర్మాణానికి భూమి పూజ చేసిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..

ఏడాదిన్నర కాలంలో రింగ్ రోడ్డు పనులను పూర్తి చేస్తామన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..

గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఆర్ అండ్ బి శాఖ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది.

వచ్చే డిసెంబర్ నాటికి రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పూర్తి చేసి ఆర్ అండ్ బి శాఖకు పూర్వ వైభవం తీసుకొస్తాం..

గౌరవ ముఖ్యమంత్రి సూచనల మేరకు గుంతల రహిత రహదారులే లక్ష్యంగా రూ. 861 కోట్లతో చేపట్టిన రహదారులు మరమ్మత్తు పనులు జనవరి ఆఖరు నాటికి పూర్తి చేస్తాం..

7 జిల్లాల్లో అకాల వర్షాల కారణంగా నెమ్మదించిన రహదారుల మరమ్మత్తు పనులను వేగవంతం చేస్తాం..

దాదాపు 50 శాతం రహదారుల మరమ్మత్తులను ఇప్పటికే పూర్తి చేయడం జరిగింది..

అలాగే దాదాపు 3000 కి.మీ మేర రహదారులను త్వరలో పిపిపి విధానంలో చేపట్టనున్నాం : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..

బనగానపల్లె పట్టణ ప్రజల చిరకాల కల అయిన రింగ్ రోడ్డును ఏడాదిన్నర కాలంలో పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రకటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేడు బనగానపల్లె పట్టణం పాణ్యం రోడ్ వద్ద రూ. 50 కోట్లతో చేపడుతున్న బనగానపల్లె రింగ్ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ.. బనగానపల్లె రింగ్ రోడ్డును 15 కి.మీ.కు పైగా నిర్మిస్తున్నామని తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ పరిధిలో 4.5 కి.మీ., ఆర్ %డ% బి శాఖ పరిధిలో 11 కి.మీ. మేర నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే భూసేకరణ దాదాపుగా పూర్తి అయిందని, ఇంకా సేకరించాల్సిన కొంత భాగానికి ఆర్థిక శాఖ నుంచి రూ. 5 కోట్లు క్లియరెన్స్ అవుతుందని వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో, ఆర్ %డ% బి అధికారుల సహకారంతో నూతన రింగ్ రోడ్డు ప్రాజెక్టును సంవత్సరంన్నరలో పూర్తి చేసి, బనగానపల్లె మాత్రమే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల వారికి కూడా అత్యాధునిక రింగ్ రోడ్డును అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు.



ఈ సందరరేగా గత 5 ఏళ్లలో ఆర్ %డ% బి శాఖను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మంత్రి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుంతల రహిత రహదారులే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా రూ. 861 కోట్లతో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి వివరించారు. ఇప్పటి వరకు 50 శాతంకు పైగా గుంతలు పూడ్చే పనులు పూర్తి చేశామని తెలిపారు. అకాల వర్షాలు, తుఫానుల వల్ల 7 జిల్లాల్లో పూర్తి చేయలేకపోయిన పనులను ఇప్పుడు వేగవంతం చేశామని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు జనవరి నెలాఖరు నాటికి రాష్ట్రాన్ని గుంతల రహితంగా తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం చేశారు. త్వరలోనే పీపీపీ విధానంలో దాదాపు 3 వేల కి.మీ. రహదారుల నిర్మాణం చేపడుతామని, ఇప్పటికే అంచనా వ్యయంపై ఓ ఏజెన్సీని నియమించినట్లు తెలిపారు. అలాగే కొత్తగా చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితోపాటు, ఆర్ %డ% బి శాఖ ఈ ఎన్ సి నయిముల్లా తదితర ఉన్నతాధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు


## ఎస్సార్ బీసీ కాలువలో పడిన సుమో ..

### గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినీలను కాపాడిన పోలీసులు...



బనగానపల్లె పట్టణంలోని తెలుగు పేటకు చెందిన జక్కు సురేష్ అను వ్యక్తి మద్యం సేవించి తన యొక్క సుమో వాహనంలో బనగానపల్లె గర్ల్స్ హై స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్న అతని కూతురు సాయిచంద్రిక ఆమె ఫ్రెండ్స్ ఐదు మంది అమ్మాయిలను సుమోలో తీసుకొని సుమోలో స్పీకర్ లు పెట్టి పిల్లలకు పాటలు వినిపించాలని %ూ=దీజ% కాలువ కట్టపై అతివేగంగా అజాగ్రత్తగా వెళుతూ మద్యం మత్తులో వాహనంను కంట్రోల్ చేయలేక %ూ=దీజ% నీటి కాలువలో పడిపోయిన సుమోను తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఎస్ఆర్బిసి కాలువలో పడి ఉన్న సుమోను మరియు అమ్మాయిలను అందరిని సురక్షితంగా కాల్వ పైకి చేర్చడం జరిగింది. ఎవరికి ప్రాణం నష్టం జరగకుండా అందరిని కాపాడడంతో ప్రాణాపాయం తప్పిందని , సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి శంకరయ్య కు వినతి పత్రం అందించిన యాతం కళ్యాణ్ రెడ్డి



కొలిమిగుండ్ల మండల కేంద్రంలో బందార్లపల్లె గ్రామం లో టీడీపీ నాయకుడు యాతం కళ్యాణ్ రెడ్డి, సోమవారంఆర్ టి సి %ణవీ% శంకరయ్య ,%ఎఱ% నందిని కి వినతిపత్రం అందించాడు, మా గ్రామంలో హై స్కూల్ చదివే విద్యార్థులు దాదాపు 80 మంది ఉన్నారు వీరంతా మా గ్రామానికి 2,%ఎఎ% దూరంలో నున్న %ఖూాను%, అంకిరెడ్డి పల్లె పాఠశాలకు కాలినడక లేదా ట్రాక్టర్ లలో వెళుతున్నారు, మా గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు, కాబట్టి మా యందు దయ ఉంచి బస్సు కనీసం రెండు సార్లు అనగా ఉదయం 8.30 గంటలకు బందార్లపల్లె లో బయలుదేరడం సాయంత్రం 4.15 గంటలకు %ఖూాను% అంకిరెడ్డి పల్లె నుంచి బయలుదేరి బందార్ల పల్లెకు రావడం వంటి కనీస బస్సు సౌకర్యం కల్పించగలరని కోరారు, ఈ కార్యక్రమంలో యాతం కళ్యాణ్ రెడ్డి, యాతం చంద్రహాస్ రెడ్డి, రాఘవ, వీరాంజి, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు

## రూపాయి నోటు చూశారా.



...నా చిన్న తనంలో ఒక్క రూపాయి ఇస్తే వారం వరకు ఖర్చు పెట్టుకునే వారం.

...పైసా,రెండు పైసలు, మూడు పైసలు, అయిదు పైసలు,పది పైసలు,ఇరవై పైసలు,పావలా,అర్ధరూపాయి ఉండం వల్ల ఎన్నో తినుబండారాలు కొనుక్కొని తినేవాళ్ళం. ...బిక్కి పల్లు( చిటిమిటి పల్లు), రేగి పల్లు, ఖలీ పల్లు,బంక పల్లు,ఈత పల్లు,కొండ ఈత పల్లు, గంగ రేగిపళ్ళు,సొంగలు,ఆశ చాక్లెట్లు,పప్పరమెంట్లు, పేపర్ బిస్కెట్స్ అప్పట్లో దొరికేవి. ..ఇన్నాళ్లకు ఒక్క రూపాయి నోటు చూసినందుకు ఆనందంగా ఉంది.

## తల్లి బిడ్డ మిస్సింగ్





**కొత్తపల్లి: జనవరి 06పల్లె వెలుగు** తల్లి బిడ్డ మిస్సింగ్ అయినా ఘటనలో సోమవారం కేసు నమోదు అయినట్లు ఎస్ఐ కేశవ తెలియజేశారు వివరాల్లోకెళితే మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలో మానిపాటి అనూష (22) ఈమె కుమారుడు సూర్య వర్ధన్ (06 ) నెలలు తో ఆదివారం మధ్యాహ్నం 3.30 కు కనబడకుండా వెళ్లారని భర్త నాగేశ్వరరావు కళ్ళం దగ్గరికి పోయి వచ్చేసరికి తన భార్య తన కొడుకు కనిపించలేదని స్థానిక పోలీస్ స్టేషన్లో భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేశవ కేసు నమోదు చేసి విచారణ చేయుచున్నారు తప్పిపోయిన వారి ఆచూకీ తెలిసిన యెడల కొత్తపల్లి ఎస్ఐ కేశవ సెల్ నెంబర్ 9121101185 మరియు ఆత్మకూరు రూరల్ సీఐ సెల్ నెంబర్ 9121101181 తెలియపరచాలని సూచించారు

## వెంటనే ఆరోగ్యశ్రీని కొనసాగించాలి



**నంద్యాల ప్రతినిధి. జనవరి 06 . పల్లె వెలుగు** :రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని రకాల జబ్బులకు 25 లక్షలు రూపాయలు ఆరోగ్యశ్రీ ద్వారా చేయిస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేశారు.నేడు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేస్తామని మూడు వేల కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు అప్పు ఉందని అది చెల్లించాలని లేనియెడల సోమవారం నుండి ఈ హెచ్ ఎస్ మరియు ఓపి నిలిపివేస్తామని 26 నుండి సీరియస్ గా ఉన్న సేవలు నిలిపివేస్తామని తెలిపారు.మీరు వెంటనే స్పందించి వారితో చర్చించి గ్రామీణ పేదలు పట్టణ పేదలు రైతులు వ్యవసాయ కూలీలు ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారు అందరూ ఆరోగ్యరిస్తే నష్టపోతారు.కావున మీరు వెంటనే ఆరోగ్యశ్రీని కొనసాగించాలని నంద్యాల ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి కోరారు.చైనాలో వచ్చిన వైరస్ మనదేశంలో చెన్నై బెంగళూరు అహ్మదాబాద్ ఇతర ప్రాంతాల్లో కూడా వస్తుందని ప్రభుత్వమే తెలియజేస్తుంది ఇటువంటి పరిస్థితులలో ఆరోగ్యశ్రీ నిలిపివేస్తే ప్రజలు ఆ వైరస్ ద్వారా హెచ్ఎం పి.వి సోకి ప్రజలు చనిపోయే పరిస్థితి ప్రధానంగా పిల్లలు వ ృద్దులు అనారోగ్యానికి గురైన వారు దీరికాలిక వ్యాధులు ఉన్నవారు చనిపోతారు అని మీ ప్రభుత్వము లో ఉన్న వైద్య శాఖ మంత్రి మరియు ప్రధానితో సహా అందరూ తెలియజేస్తున్నారు .ఇటువంటి పరిస్థితుల్లో మీరు ఆరోగ్యశ్రీని ఆపుదల చేయడము సరైనది కాదు అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆస్పత్రులలో డాక్టర్లను సిబ్బందిని వసతులను కల్పించాలి వారందరికీ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పంచాయతీ మున్సిపాలిటీ వారి ద్వారా పరిశుభ్రంగా కాలువలు రోడ్లు ఊరుచే విధంగా చర్యలు తీసుకోవాలి ప్రజలను కూడా చైతన్యవంతులను మీ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు మీ పార్టీ శ్రేణులు కూడా క ృషి చేయాలి

## అనారోగ్యంతో ప్రముఖ జర్నలిస్టు దేవప్రసాద్ మృతి



**అనంతపురము, జనవరి 6** :అనంతపురం నగరంలో దాదాపు 30 సంవత్సరాలుగా మీడియా సేవలో నిమగ్నమైన ప్రముఖ పాత్రికేయులు నందినేని దేవప్రసాద్ సోమవారం శివైక్యం చెందారు. 1995 లో సిటీ కేబుల్ పాత్రికేయునిగా వ ృత్తిలోకి వచ్చిన ఆయన, 1996 నుండి తేజ టీవీ, జెమినీ విలేకరిగా దాదాపు 20 సంవత్సరాలు పాటు పనిచేశారు. ఆ సంస్థ మూతపడడంతో కొన్ని ఇతర చానల్స్ లో పనిచేశారు. 1983 లో తెలుగు విద్యార్థి విభాగంలో కీలకంగా పనిచేసిన ప్రసాద్, ఆ తర్వాత తెలుగు యువత లో కీలక పదవి నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అభివ ృద్ధి కోసం తన ఆస్తులను పణంగా పెట్టి విలువైన తన ఆస్తులను పోగొట్టుకున్నారు. విలువల కోసం కోట్ల రూపాయలను త ృణప్రాయంగా త్యజించారు. అవివాహితుడైన ఆయనకు సమీప బంధువులు ఎవరూ లేకపోవడంతో మంగళవారం ఉదయం పాత్రికేయులే అంత్యక్రియలు నిర్వహించనున్నారు. దేవ ప్రసాద్ న ృతి పట్ల అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర దిగ్గ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ఆయన మ ృతికి సీనియర్ పాత్రికేయులు తలారి రామాంజనేయులు, నవీన్ రెడ్డి, పయ్యావుల ప్రవీణ్, రమేష్ రెడ్డి, డేవిడ్, ఏపి గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, కవి గుత్తా హరిసర్వోత్తమ నాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959